
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.2

ANDHRAJYOTHY



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	583.50 (293.1090)	3,54,718	4,31,678
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.25 (4.00)	1,227	3,891
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	165.948 (32.837)	3,70,063	3,41,504

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220

బత్తాయి మార్కెట్ ఎత్తేసినట్లేనా?



- ఏళ్ల తరబడిగా క్రయ విక్రయాలు లేని వైనం
- మార్కెట్‌కు రాని కొనుగోలుదారులు
- విక్రయానికి ఆసక్తి చూపని రైతులు
- పట్టించుకోని అధికారులు

గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రం నల్లగొండలో ఏర్పాటు చేసిన బత్తాయి మార్కెట్ పూర్తిగా బంద్ అయింది. దాదాపు మార్కెట్‌ను ఎత్తేసినట్లేనని చర్చ సాగుతోంది. రూ.1.70కోట్ల వ్యయం తో ఈ బత్తాయి మార్కెట్‌ను ఏర్పాటుచేయగా, ప్రస్తుతం నిరుపయోగంగా మిగిలింది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో సూర్యాపేట,యాదాద్రి జిల్లాల్లో పెద్దగా బత్తాయి తోటలు లేవు. ఒక్క నల్లగొండ జిల్లాలో మాత్రమే 42వేల ఎకరాల్లో బత్తాయి తోటలు సాగవుతున్నాయి. పదేళ్ల క్రితం దేశంలోనే నల్లగొండ జిల్లాలో 3లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు ఉండేవి. అందులో అత్యధికభాగం బత్తాయి తోటలదే.అయితే రానురానూ రైతులు సైతం తోటల పెంపకంపై పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. దిగుబడి తగ్గడం, వచ్చిన బత్తాయి కాయకు మార్కెట్ లేకపోవడం, సరైన సమయంలో ధర రాక పోవడం, పెట్టిన పెట్టుబడులు రాకపోవడం వంటివి రైతులకు సమస్యగా మారాయి. మొక్కల నాణ్యత లేకపోవడంతో చెట్టు పచ్చగా ఉండటం తప్ప కాయ దిగుబడి రావడం లేదు. తెగుళ్ల బెడదతో అత్యధికంగా మంగుకాయ రావడం సమస్యగా మారింది. ప్రస్తుతం 42వేల ఎకరాల్లో మిగిలిన బత్తాయి తోటలను రైతులు అష్టకష్టాలు పడి సాగు చేస్తున్నా మార్కెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బత్తాయి మార్కెట్‌పై నీలినీడలు

జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో ఉన్న ఎస్ఎల్‌బీసీలో గత ప్రభుత్వం హయాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బత్తాయి మార్కెట్ యార్డును ప్రారంభించారు. రూ1.70కోట్ల వ్య యంతో బత్తాయి మార్కెట్‌ను 2018,జూన్ 17నఅప్పటి మంత్రులు ప్రారంభించారు.అయితే మార్కెట్ ప్రారంభించిన తొలి నాళ్లలో వా రం పదిరోజులు అరకొరగానే బత్తాయి కొనుగోలు జరిగాయి. ఆ తరువాత కొనుగోలు ప్రక్రియ నిలిచింది. అది కూడా అతి తక్కువగానే. వ్యవసాయ మార్కెట్ అధికారులు పట్టించుకోక పోవడం, కొ నుగోలుదారులు రాకపోవడంతో ఈ మార్కెట్‌పై రైతులకు సైతం నమ్మకం సడలింది. దీంతో గత ఐదారేళ్లుగా కొనుగోళ్ల ప్రక్రియనే లేకుండా పోయింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం జిల్లా కేంద్రంలోని బత్తాయి మార్కెట్‌పై దృష్టి సారించకపోవడంతో రైతులు దళారులనే నమ్ముకుంటున్నారు. కూలీల కొరతతో రైతులు ఇతర రాష్ట్రాలకు చెందిన దళారులకు బత్తాయి కాయలను విక్రయిస్తున్నారు. ఢిల్లీ, కలకత్తా, మహారాష్ట్ర, జైపూర్, హర్యానా వంటి ప్రాంతాలకు చెందిన కొనుగోలుదారులు ఇక్కడి వచ్చి కాయలు కొనుగోలు చేస్తున్నారు. అదే విధంగా హైదరాబాద్‌లోని మార్కెట్‌లో కూడా నూటికి 5శాతం కమీషన్ ఉండటంతో రైతులకు నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతులు దళారులవైపే మొగ్గు చూపుతున్నారు.



కోల్డ్‌స్టోరేజీ, జ్యూస్ ఫ్యాక్టరీ జాడ ఏదీ?

గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం సైతం జిల్లాలో బత్తాయి రైతులను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కరోనా సమయంలో బత్తాయి ఎగుమతికి అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్థానికంగా కూడా

- మిగతా 8వ పేజీలో...

మార్కెట్‌కు రైతులు రావడం లేదు

జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బీసీలో ఉన్న బత్తాయి మార్కెట్‌కు రైతులు రావడం లేదు. దీంతో బత్తాయి కాయల కొనుగోలు జరగడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికీ రైతులు ఇక్కడ బత్తాయిని విక్రయించడం లేదు. రైతులు వస్తే కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తాం. రైతులు రాకపోవడంతో మార్కెట్‌కు వ్యాపారులు కూడా రావడం లేదు.

- ఛాయదేవి, జిల్లా మార్కెటింగ్ ఏడీఎం

రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా

- జిల్లాకు చేరిన 520 మెట్రిక్‌టన్నులు
- రేపు దిగుమతికానున్న మరో 1,500మెట్రిక్‌టన్నులు
- జేడీఏ శ్రవణ్‌కుమార్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వానాకాలం సీజన్‌లో జిల్లాకు మొత్తం 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటి వరకు 46వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశాం.. నాలుగు నెలల ఎరువుల ప్రణాళికను రూపొందించాం. మరో కొద్ది రోజుల పాటు యూరియాను అందించాల్సి ఉంది. కేంద్రం నుంచి అదనంగా యూరియా సరఫరా చేయడానికి నిర్ణయించగా, తెలంగాణకు వచ్చిన కోటాలో జిల్లాకు 4వేల మెట్రిక్ టన్నులు రానుంది.. జిల్లాలో 5.70లక్షల వరకు పత్తి సాగు, 3.50లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మరో 1.50లక్షల ఎకరాల్లో వరి సాగుకానున్న నేపథ్యంలో ఈ రెండు పంటలకు యూరియాను సమృద్ధిగా తెప్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని జేడీఏ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ప్రస్తుతం యూరియా నిల్వలు ఏ మేరకు ఉన్నాయి?

జేడీఏ: జిల్లాకు శుక్రవారం 520 మెట్రిక్‌టన్నుల యూరియా వచ్చింది. శనివారం అన్ని మండలాలకు చెందిన రైతులందరికీ ఈ యూరియాను పంపిణీ చేస్తాం. రైతులకు సమస్యలు తలెత్తకుండా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ ఎరువులను సరఫరా చేస్తున్నాం. ప్రభుత్వం ప్రతీరోజు జిల్లాకు ఎరువులు సరఫరాను చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఆందోళనకు గురికావొద్దు. అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలి. అధికంగా యూరియాను వినియోగిస్తే భూసారం దెబ్బతిని పంటల దిగుబడి తగ్గుతుంది.

ఆంధ్రజ్యోతి: జిల్లాకు ఇంకా ఎంత యూరియాను దిగుమతి చేసుకుంటున్నారు?

జేడీఏ: జిల్లాకు ఆదివారం మరో 1,500మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కానుంది. కేంద్రం నుంచి సరఫరా అయ్యే యూరియాతో మరింత ఎరువులు జిల్లాకు వస్తాయి. ఆదివారం వచ్చే యూరియాను సోమవారం జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతులకు పంపిణీ చేస్తాం. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎరువులను..

- మిగతా 8వ పేజీలో...

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీచేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్‌డెస్క్, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్‌హెచ్‌వో గదిని, సిబ్బందికి కేటాయించిన కిట్లను, కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిర్యాదులపై వెంటనే విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. బ్లూకోట్స్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు డయల్ 100 కాల్స్‌పై తక్షణం స్పందించాలన్నారు. ప్రతీ రోజు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైం, డయల్ 100పై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదంపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఆయన వెంట ఏఎస్పీ మౌనిక, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ రాము, ఎస్ఐలు గోపాల్‌రావు, సైదులు, సతీష్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ అన్నారు. శుక్రవారం ఎన్జీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని, అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ అధికారులు ఎవరూ ఓటీపీ అడగరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనవసర లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణు, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే యూరియా సరఫరా చేయాలి



కట్టంగూరులో సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూరు, నల్లగొండ రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కట్టంగూరులోని అమరుల స్మారక భవనంలో నిర్వహించిన పార్టీ సమావేశం, జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు అవసరం ఉన్న సమయంలో తగినంత సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రానికి 9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందన్నారు. దీంతో రైతులకు సరిపడా యూరియా అందక పీఏసీఎస్‌ల వద్ద పడిగాపులు కాస్తున్నారని వాపోయారు. యూరియా సమస్య పరిష్కారం కోసం ఈనెల 25న జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారుల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమాల్లో నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, సయ్యద్ హాషం, సిహెచ్.లక్ష్మీనారాయణ, పెంజర్ల సైదులు, మురారి మోహన్, ఉట్కూరి యాదయ్య, జాల రమేష్, మాద సైదులు, గడగోజు రవీంద్రచారి, గుడగుంట్ల రామకృష్ణ, ఉట్కూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బకాయిల భారం మోయలేం

- ఉమ్మడి జిల్లాలో రూ.100కోట్ల వరకు బకాయిలు?
- ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతకు ఆసుపత్రులు సన్నద్ధం
- వారంలో నిధుల విడుదలకు, ధరల పునఃసమీక్షకు డిమాండ్

6

వైటీపీఎస్ నిర్వాసితుల త్యాగాన్ని వెలకట్టలేం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నిర్వాసితులకు ఉద్యోగ నియామాక పత్రాల పంపిణీ



హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బీఎల్ఆర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వైటీపీఎస్‌కు భూములు ఇచ్చి నిర్వాసితులైన వారి త్యాగాన్ని వెలకట్టలేమని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వైటీపీఎస్ నిర్వాసిత కుటుంబాల్లోని 335 మందికి శుక్రవారం హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, తాతల కాలం నాటి భూమిని రైతులు వైటీపీఎస్‌కు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఆ కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న ఈ ఉద్యోగ నియామక పత్రాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వారు ఇస్తే అడ్డుకున్నామా అని పరోక్షంగా బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి చొరవతో నియామకపత్రాలు అందించగలుగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని అబద్ధపు ప్రచారం చేశారని, తాము నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇస్తున్నామన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 2,800 ఎకరాల్లో నిర్మించిన 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ దేశంలోని 22 విద్యుత్ ప్లాంట్లలో అతిపెద్దదని అన్నారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చడంలో వైటీపీఎస్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. వైటీపీఎస్ ప్రాంతంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు డిప్యూటీ సీఎం చొరవచూపాలని కోరారు. నిర్వాసిత కుటుంబాలలో 112 మందికి గత ఏప్రిల్ నెలలో ఉద్యోగ నియామకపత్రాలు పంపిణీ చేశామని, దానికి కొనసాగింపుగా 335 మందిలో జేపీఏలుగా 138మందికి, జూనియర్ అసిస్టెంట్లుగా 53మందికి, ఆఫీస్ సబార్డినేట్లుగా 99, హౌస్‌కీపర్లుగా 45 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జెన్‌కో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

డీఎంహెచ్‌వో శ్రీనివాస్

డిండి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేశారు. డీఎస్‌టీ కాలనీని సందర్శించి మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. నీటిని మరిగించి తాగాలని సూచించారు. పీహెచ్‌సీలో పలు రికార్డులను తనిఖీచేశారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, డాక్టర్ శైలేస్, రుక్సానా, సురేష్, ఆశావర్కర్లు, ప్రాథమిక వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లు

- 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- మూసీకి తగ్గిన వరద ఉధృతి

7

ఎరువుల కొరతను తీర్చాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ, కిసాన్‌మోర్చా నాయకులు

బీజేపీ నాయకులు

నల్లగొండ (కలెక్టరేట్), రామగిరి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎరువుల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వానాకాలంలో రైతులు పూర్తిస్థాయిలో వరి, పత్తి సాగు చేస్తున్నారని, వారికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయించే, కృత్రిమ కొరతను సృష్టించేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 75వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 33వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందన్నారు. నిజంగానే కొంత యూరియా కొరత ఉందని మంత్రి పొంగులేటి ఒప్పుకుంటుండగా, మంత్రి పొన్నం మాత్రం యూరియా కొరత లేదని, పత్రికలే సృష్టిస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. మంత్రులకు కమీషన్లపై ఉన్న సోయి రైతులపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, నాయకులు బనవ పాపయ్యగౌడ్, మరుపల్లి అంజయ్యయాదవ్, భవనం మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మత రెడ్డి శ్రీదేవిరెడ్డి, అశోక్‌రెడ్డి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, చలమల్ల సీతారాంరెడ్డి, గుండా నవీన్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యాట మధుసూదన్‌రెడ్డి పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు యాదగిరి

నల్లగొండ టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈ నెల 25న ఆర్.కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వీ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీపీ.మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న దీక్షకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు. కాంగ్రెస్ కామారెడ్డిలో ప్రకటించిన డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లి వేణియాదవ్, గుండు వెంకటేశ్వర్లు, మామిడి పద్మ, జెర్రిపోతుల రమేష్‌గౌడ్, పుట్ట వెంకన్నగౌడ్, మునాస ప్రసన్నకుమార్, సింగం లక్ష్మీనారాయణ, బక్కతట్ల వెంకన్నయాదవ్, పున్న రవీందర్, కుకుడాల ఏడుకొండలు, వల్లకీర్తి శ్రీనివాస్, వడ్డేబోయిన రామకృష్ణ, తిరుపతయ్యగౌడ్, మల్లెబోయిన సతీష్‌యాదవ్, భరద్వాజ్, అంబటి శివ, తదితరులు పాల్గొన్నారు.

- బంద్ ప్రశాంతం



మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్ పాటించి జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

8

మిత్రుడి ప్రయత్నానికి సహాయంగా..

- 30 ఏళ్ల అనంతరం దేశానికి..
- పశుగణాల సేవలో వైద్యుడు పెంటయ్య
- రూ.20 వేలు విరాళంగా అందజేసిన మిత్రుడు సుధాకర్



మిత్రుడు అందజేసిన విరాళాన్ని తీసుకుంటున్న పెంటయ్య(తెల్లచొక్కా వ్యక్తి)

(ఆంధ్రజ్యోతి-కోదాడ రూరల్)

దేశంలో ఎక్కడాలేని విధంగా పశు ఔషధ బ్యాంక్ ఏర్పాటుచేసిన మిత్రుడిగా అండగా నిలిచారు సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన ఎన్ఆర్ఐ చప్పిడి సుధాకర్. ఇందుకోసం 30 ఏళ్ల తర్వాత స్నేహితుడిని కలిశారు. వివరాలు ఇలా ఉన్నాయి.

30 ఏళ్ల కిందట హైదరాబాద్‌లోని పశువైద్యకళాశాలలో చప్పిడి సుధాకర్, పీ పెంటయ్యలు సహచర విద్యార్థులు. సుధాకర్ చదువు పూర్తయ్యాక అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. పెంటయ్య ఉద్యోగంలో చేరి ప్రస్తుతం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కోదాడలో విధుల్లో చేరి నాటి నుంచి పశుఆరోగ్య సేవలతో పాటు పశుపోషకుల సంక్షేమం కోసం వినూత్నంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పశుపోషణ భారం కాకుండా రైతులు లాభాల బాటలో నడవడానికి వైద్య, మేపు ఖర్చులు తగ్గించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి దాతల సహకారంతో పశుఔషధ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఇందులో కొన్ని ఉచితంగా, మరికొన్ని సబ్సిడీపై ఔషధాలు అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన స్నేహితుడు సుధాకర్ మూగజీవాల సేవలో తాను సైతం చేయి కలుపుతానంటూ ముందుకు వచ్చారు. తండ్రి గాబ్రియేల్ పేరు మీద రూ.20000 విరాళంగా ఇచ్చేందుకు 30 ఏళ్ల తర్వాత అమెరికా నుంచి వచ్చారు. స్నేహితుడు పెంటయ్యను కలిసి విరాళాన్ని అందజేశారు. చాన్నాళ్లకు స్నేహితుడిని చూసిన పెంటయ్య ఆశ్చర్యానికి గురయ్యారు. తన ప్రయత్నాలకు అందించిన విరాళాన్ని సద్వినియోగం చేస్తానన్నారు. ఈ సందర్భంలో తమ కలయికకు గుర్తుగా పశువైద్యశాల ఆవరణలో పండ్లలో శ్రేష్ఠమైన హిమాయత్ పసంద్ మామిడి మొక్కను నాటారు. అలాగే వీరిద్దరి క్లాస్‌మెట్ సూర్యాపేట పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బీ వెంకన్న కూడా మిత్రులతో కలిసి ఆనందం పంచుకున్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు సాగర్ విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ బీసీ గురుకుల విద్యాలయ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. అండర్-18 విభాగంలో పరుగుపందెంలో నంద కిషోర్ స్వర్ణం, జావెలిన్ త్రోలో దినేష్ స్వర్ణం, లాంగ్ జంప్‌లో రజతం, అండర్-16 విభాగంలో పరుగుపందెంలో గణేష్ స్వర్ణం, లాంగ్ జంప్‌లో స్వర్ణం, అరవింద్, హరి, రవి తేజలు ప్రతిభ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు.

దర్వేశిపురంలో కుంకుమ పూజలు



అమ్మవారికి నిర్వహించిన కుంకుమపూజకు హాజరైన భక్తులు

కనగల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. సామూహిక కుంకుమపూజలో పాల్గొన్నారు. ఇష్టదైవానికి చీరసారె, ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం శివుడి విగ్రహం వద్ద దీపారాదన చేశారు. ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

బకాయిలను వెంటనే చెల్లించాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి):నిర్మాణరంగంలోని కార్మికులకు బకాయిలను వెల్ఫేర్ బోర్డు వెంటనే చెల్లించాలని, బోర్డు దుబారా ఖర్చులను ఆపాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ప్రమాద, సహజ మరణం, పెళ్లికానుక, ప్రసూతి కానుక తదితర లబ్ధికోసం దరఖాస్తు చేసుకొని నెలల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. అయినా పరిష్కరించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సైదాచారి పాల్గొన్నారు.

తల్లిని పూజిస్తే జీవితం సుఖమయం:బిషప్ ధమన్



నల్లగొండ కల్చరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : మరియరాణిని భక్తితో పూజిస్తే జీవితం సుఖమయంగా ఉంటుందని బిషప్ కరుణం ధమన్‌కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రం దేవరకొండరోడ్డులోని మరియరాణి కేథ్రిడల్ చర్చిలో శుక్రవారం చర్చి మహోత్సవంలో భాగంగా పూజాబలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధమన్ మాట్లాడుతూ మరియరాణి తల్లిని పూజించే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందన్నారు. తల్లిని భక్తితో పూజిస్తే మంచి జరుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉందన్నారు. సాయంత్రం మరియరాణి విగ్రహాన్ని అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో విశ్రాంతి బిషప్ గోవింద్ జోజి, విచార ఫాదర్ జీ బాల స్వామి, అర్నారెడ్డి, రాయప్ప, బాలశౌరిరెడ్డి, శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

బకాయిల భారం మోయలేం



- ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతకు ఆసుపత్రులు సన్నద్ధం
- వారంలో నిధుల విడుదలకు, ధరల పునఃసమీక్షకు డిమాండ్

పేదలు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చింది. గతంలో రూ.5 లక్షల వరకు ఉన్న వైద్య సేవలను ప్రభుత్వం ఇటీవల రూ.10 లక్షలకు పెంచింది. బీఆర్ఎస్ హయాంలో ఏడాది బకాయిల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బకాయిల్లో కేవలం 10 శాతం మాత్రమే విడుదల చేసింది. ఒక్కో ఆసుపత్రికి ప్రభుత్వం రూ.కోట్లలో బకాయిలు చెల్లించాల్సి ఉంది. బకాయిలు ప్రైవేట్ ఆసుపత్రులకు భారంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాలానుగుణంగా ధరలను పునఃసమీక్షించడంతో పాటు బకాయిలు చెల్లించాలని యజమాన్యాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 31లోగా నిధుల విడుదల, ధరల పునఃసమీక్ష చేయని పక్షంలో 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయనున్నట్లు ప్రకటిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను ఆలస్యంగా విడుదల చేస్తోంది. దీంతో కొన్ని ఆసుపత్రుల్లో రోగులను సదుపాయలు లేవన్న సాకుతో తిప్పిపంపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆసుపత్రి నిర్వాహకులకు ఔషధాలు, వైద్యులు, నర్సుల జీతాలు, ఆసుపత్రి నిర్వహణ భారంగా పరిణమిస్తోందని అంటున్నారు. ధరల పెరుగుదలను అనుసరించి వైద్య చికిత్స ధరలను పెంచాల్సివుండగా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల, జర్నలిస్టుల ఆరోగ్య పథకం కింద 2 ఏళ్లకు పైగా బకాయిలు విడుదల చేయలేదని విమర్శిస్తున్నారు.

నూతనంగా మరో 163 వ్యాధులకు చికిత్సలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007లో సీఎం రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి, తెల్లరేషన్‌కార్డు కలిగిన పేదలకు కొన్ని దీర్ఘకాలిక, ఖరీదైన వైద్యం పొందేందుకు వెసులుబాటు కల్పించారు. ఆయా ఖర్చులను ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వమే ఆసుపత్రులకు విడుదల చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో 1,672 వ్యాధులకు చికిత్స అందించగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అదనంగా 163 వ్యాధులను కలిపి మొత్తంగా 1,835 రకాలకు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ కలిగిన ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సను పొందే విధంగా అవకాశం పెంపొందించారు. డయాలసిస్ మొదలుకొని గుండెజబ్బుల వరకు ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించారు. గతంలో రేషన్‌కార్డు కలిగిన కుటుంబ సభ్యులందరికీ రూ.5 లక్షల్లోపు వైద్యం పొందే అవకాశం ఉండగా, ఆ మొత్తాన్ని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచారు.

రెండేళ్లుగా పెండింగ్‌లోనే బిల్లులు

ఉద్యోగుల, జర్నలిస్టుల ఆరోగ్య పథకింద బిల్లులు 2023 నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. వైద్యం చేస్తే వచ్చే డబ్బుల కన్నా రోగి చికిత్సకు మందులు, శస్త్ర చికిత్స ఖర్చులకు డబ్బులు లేక కొన్ని ఆసుపత్రులు సౌకర్యాల లేమి పేరుతో రోగులను మరో చోటుకు పంపిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రూ.కోట్ల బకాయిలతో ఆసుపత్రులు నిర్వహించడం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం బకాయిలు విడుదల చేయని పక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ సేవలు నిలిపివేస్తామని ఆసుపత్రి వర్గాలు ప్రభుత్వ ఆరోగ్యశ్రీ సీఈవోకు నోటీసులు ఇచ్చాయి.



నిధులు విడుదల చేయకుంటే సేవలు బంద్

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మరో ఎనిమిది రోజుల్లో ప్రభుత్వం బకాయిలు చెల్లించనిపక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తాం. బకాయిలు క్రమం తప్పకుండా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీఇచ్చి పాటించడం లేదు. వైద్య చికిత్స ధరలను పునఃపరిశీలించాలి. ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ బిల్లులు రెండు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలు విడుదల కాకుంటే ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మరుతోంది. ప్రభుత్వం సత్వరమే బకాయిలు విడుదలకు చర్యలు చేపట్టాలి.

- డా. మువ్వా రామారావు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు

ఉమ్మడి జిల్లాలో రూ.100 కోట్ల వరకు బకాయిలు?

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 56 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్నారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం(జేహెచ్ఎస్) కింద వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల, జర్నలిస్టులకు వైద్యసేవలకు ప్రభుత్వం కొంతకాలంగా నిధులు విడుదల చేయకపోవడంతో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆరోగ్యశ్రీ బకాయిలు సుమారు రూ.100 కోట్ల వరకు ఉన్నట్లు వైద్యరంగ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. గత జనవరిలో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి 10 శాతం నిధులు మాత్రమే విడుదల చేసినట్లు ఆసుపత్రి వర్గాలు అంటున్నాయి. చర్చల సందర్భంలో ప్రభుత్వం క్రమం తప్పకుండా బకాయిలు చెల్లింపు, ధరల పునరుద్ధరణ చేస్తామని మాట ఇచ్చి పాటించడం లేదని ఆరోపిస్తున్నారు.

ప్రతి వర్షపు నీటిబొట్టునూ ఒడిసిపట్టాలి



కొంపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్‌రావు

మునుగోడు రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టాలని, అప్పుడే భూగర్భజలాలు పెరిగి నీటికష్టాలు తీరుతాయని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రజాజాతర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని వీధులు, మురుగుకాల్వలను, హరితహారం చెట్లను, వీధుల్లో పరిశుభ్రతను పరిశీలించి గ్రామ కార్యదర్శి స్వామిని అభినందించారు. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధి పథకంతో ఎక్కువ నిధులు సాధించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలన్నారు. ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. మహిళల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి, వారిని కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉపాధి పథకంలో 100 రోజులు పనికి వెళ్లిన జీడిమడ్ల లింగయ్య, గోలి బిక్షంను గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ జీడిమడ్ల దశరథను సన్మానించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇంకుడుగుంతకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వెదిరె ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, ఏపీడీ నవీన్‌కుమార్, ఎంపీడీవో యుగేందర్, ఎంపీవో పర్వేజ్, ఏపీవో నాగరాజు, కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, ఈసీ జీడిమడ్ల మల్లేష్ ఉన్నారు.

చివ్వెంలలో పట్టపగలే హత్యాయత్నం

- కారులో వెంబడించిన నలుగురు
- పరుగెత్తి ప్రాణాలు కాపాడుకున్న బాధితులు



తమపై దాడి చేసేందుకు కారులోంచి దిగుతున్న వ్యక్తిని చూసి పరుగెడుతున్న లక్ష్మయ్య, ఆయన భార్యలు

చివ్వెంల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దాడిచేసిన వ్యక్తిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళుతున్న వారిపై పట్టపగలే హత్యాయత్నం జరిగింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు భార్యలతో వెళుతుండగా కారులో వెంబడిస్తుండటాన్ని గమనించిన బాధితుడు సమీపంలోని వైన్స్ దుకాణంలోకి వెళ్లి ప్రాణాలు కాపాడుకున్నాడు. శుక్రవారం సూర్యాపేట జిల్లా చివ్వెంలలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చివ్వెంల మండలం అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మయ్యకు ఇద్దరు భార్యలు కాగా, రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నారు. ఓ వివాదంపై కుడకుడకు చెందిన దండుగుల శేఖర్‌పై లక్ష్మయ్య చివ్వెంల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి పరిష్కరించుకున్నారు. లక్ష్మయ్య సోదరుడు కొట్టిన రాళ్లను పల్లపు గోపి, అతని కుటుంబ సభ్యులు తీసుకెళ్లిన ఘటనలో గోపి డబ్బులు చెల్లించాలని పెద్ద మనుషులు తీర్మానించారు. ఇందుకు సంబంధించిన నగదు కోసం శుక్రవారం చివ్వెంల వెళ్లిన లక్ష్మయ్యకు గోపి, శేఖర్‌ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్ష్మయ్యపై దాడి చేసి కొట్టటంతో గ్రామస్థులు అక్కడినుంచి పంపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసేందుకు లక్ష్మయ్య తన ఇద్దరు భార్యలు వెంకటమ్మ, పద్మలతో కలిసి పోలీసుస్టేషన్‌కు వెళ్తున్న క్రమంలో పల్లపు గోపి, దండుగుల శేఖర్, పల్లపు రాఘవ, పసుపుల చంటి కారులో వెంబడించారు. బీబీగూడెం శివారులోని ఇండియన్ ఆయిల్ బంక్ దగ్గరికి రాగానే ద్విచక్ర వాహనాన్ని సమీపంలో ఉన్న మధురా వైన్స్ వద్ద నిలిపి లోపలికి పరుగెత్తారు. లక్ష్మయ్యపై దాడిచేసేందుకు కత్తితో వెంబడిస్తుండగా వైన్స్ దుకాణంలోనుంచి ఎక్కువమంది రావటంతో కర్రలు, కత్తులు సంఘటనా స్థలంలో విడిచి కారులో అక్కడినుంచి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గోపి, శేఖర్, రాఘవ, చంటిలపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రాణాలు తీసిన మతిమరుపు



రాములు(ఫైల్)



ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

చింతపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మతిమరుపు ఓ వృద్ధుడి ప్రాణంతీసింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తిరుమలాపురంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ రాంమూర్తి, తిరుమలాపురం స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తిరుమలాపురం గ్రామానికి చెందిన గార్లపాటి రాములు(80) కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయన భార్య పదేళ్ల కిందట మృతి చెందగా కుమార్తె ఉన్నారు. కుమార్తె భారతమ్మకు వివాహంకాగా మండలంలోని కుర్మేడు గ్రామంలో ఉంటున్నారు. కొంతకాలంగా రాములు కుర్మేడులోని కుమార్తె ఇంట్లోనే ఉంటున్నాడు. కొంతకాలంగా రాములు మతిమరుపు సమస్యతో బాధపడుతున్నాడు. స్వగ్రామం తిరుమలాపురంలో బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకుని బుధవారం గ్రామానికి వచ్చారు. గురువారం రాత్రి గ్యాస్ స్టవ్‌పై వంట చేసుకుని భోజనం చేసి నిద్రించాడు. గ్యాస్ ఆఫ్ చేయకుండా నిద్రకు ఉపక్రమించాడు. కొంత సమయం తర్వాత రాములు లేచి చుట్ట తాగుతుండగా గ్యాస్ సిలిండర్ పేలి పైకప్పు ధ్వంసమై స్లాబ్ కింద ఉన్న రాములుపై పడింది. భారీ శబ్దం రావడంతో మనుమడి స్నేహితుడు కుర్మేటి నవీన్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఎక్స్‌కవేటర్‌తో స్లాబ్ కప్పును తొలగించగా రాములు శరీరం పూర్తిగా కాలిపోయి మృతి చెంది కనిపించాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రాములు మనుమడు గార్లపాటి ప్రవీణ్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొండమల్లేపల్లిలో దొంగ రిమాండ్

కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పోలీసులు దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొర్రోనితండా గ్రామపంచాయతీలో ఈ నెల 11న రాత్రి కొర్ర పట్టి ఇంట్లో దొంగతనం జరిగింది. దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ నేతృత్వంలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఉదయం నిందితుడు కేతావత్ బద్య తన ఇంట్లో ఉండగా పట్టుకొని విచారించారు. రూ.1.50 లక్షల విలువైన కిలో వెండి చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. నేరస్తుడి దగ్గర నుంచి సొమ్మును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ శరత్‌పవార్ అభినందించినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

భువనగిరి రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఘటనలో విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. యాదగిరిగుట్ట పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన పుట్ట శివాజి, సోదరుడు పుట్ట బాలాజీలు రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. కళాశాల నుంచి తిరిగి ద్విచక్రవాహనంపై ఇద్దరు యాదగిరిగుట్టకు వస్తున్నారు. భువనగిరి శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం నడుపుతున్న శివాజి తలకు తీవ్రగాయమైంది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలాజీకి స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపారు.

భక్తుడూ భగవంతుడైన ఆలయం

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)



కొండలు, గుట్టలలో నిర్మించిన బాలాజీతులసీసాద్‌మహరాజ్ దేవాలయం, ఆలయంలో కొలువుదీరిన తులసీసాద్

భగవంతుడితో సమానంగా భక్తుడు సేవలందుకుంటున్న క్షేత్రం నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గుట్టల్లోని తులసీసాద్ మహరాజ్ ఆలయం. నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి సమీపంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న గుట్టల్లో 200 ఏళ్ల కిందట బాలాజీ వేంకటేశ్వరస్వామి వెలిసినట్లు స్థానికుల నమ్మకం. అయితే స్థానికుడైన తులసీసాద్ అనే భక్తుడు పరమనిష్ఠతో స్వామిని ఉపవాస దీక్షలతో పూజలు చేశాడు. దీంతో అతడికి స్వామి దర్శనమిచ్చినట్లు పూర్వీకులు కథనం. అప్పటి నుంచి తులసీసాద్‌ను కూడా గిరిజనులు దైవంగా కొలవడం ప్రారంభించారు. బాలాజీ తులసీసాద్ పేరుతో రూ.కోటితో దేవాలయాన్ని నిర్మించి గిరిజనులు ఆరాధ్యదైవంగా కొలుస్తున్నారు.

ఏడు తరాల నుంచి వాకునావత్ పాడ వంశానికి చెందిన వారు పూజారులుగా కొనసాగుతున్నారు. చుట్టూ నలమల కొండలు, అడవలు, మూడు వైపులా కృష్ణా జలాలు మధ్యలో గుట్టపై వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించి స్వామి వారితో పాటు తులసీసాద్‌కు పూజలు చేస్తున్నారు. స్థానికులతో పాటు పరిసర తండాల భక్తులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల, ప్రకాశం, వివిధ జిల్లాల నుంచి భక్తులు దేవాలయానికి వచ్చి వేంకటేశ్వరస్వామితో పాటు తులసీసాద్‌మహరాజ్‌కు పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకుంటారు.

ప్రతీ శనివారం భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయాన్ని సందర్శిస్తుంటారు. కోరిన కోరికలు నెరవేర్చే దైవంగా బాలాజీ, తులసీసాద్‌మహరాజ్ దేవాలయానికి పేరొందింది. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి పొందిన వైజాగ్‌కాలనీకి వచ్చే పర్యాటకులు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఈ ఆలయాన్ని సందర్శించి వెళ్తుంటారు. ప్రతీ ఏడాది శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు పూజారి వాకునావత్ బిక్కునాయక్ తెలిపారు.

ఆలయానికి ఇలా వెళ్లొచ్చు...

కాచరాజుపల్లిలోని బాలాజీతులసీసాద్ దేవాలయానికి ఇలా వెళ్లాల్సి ఉంటుంది. దేవరకొండ నుంచి పోలేపల్లి మీదుగా పెద్దమునిగల్, వైజాగ్‌కాలనీ, దుబ్బతండాకు రోడ్డు ఉంది. దేవరకొండ నుంచి తులసీసాద్ దేవాలయం 45 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.

దేవాదాయ శాఖ సహకరించాలి



వకునావత్ వంశానికి చెందిన వారం బాలాజీతులసీసాద్‌మహరాజ్ దేవాలయంలో పూజలు చేస్తున్నాం. భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుతుండటంతో భక్తుల రద్దీ పెరిగింది. దేవాదాయ శాఖ దేవాలయ అభివృద్ధికి సహకరించాలి. దేవాలయం చుట్టు కొండలు, గుట్టలు, నదీ జలాలు ఉండడంతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి.

వాకునావత్ బిక్కునాయక్, ఆలయ పూజారి

తాళం వేసిన ఇళ్లలో చోరీలు

ఆలేరు రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతాపురిలో గ్రామంలో జరిగింది. సీఐ యాలాద్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సొప్పోజు కృష్ణ, పల్లె బాల్‌నర్సయ్యలు తమ ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కృష్ణ ఇంట్లో రూ.70 వేల నగదును చోరీ చేశారు. శుక్రవారం ఉదయం గమనించారు. క్లూస్ టీమ్ సిబ్బంది రెండు ఇళ్లలో చోరీకి పాల్పడిన వేలిముద్రలను సేకరించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

సూర్యాపేట క్రైం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఒకరికి జైలు శిక్ష, పలువురికి కోర్టు జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్ర ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీన సూర్యాపేటలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించామన్నారు. వారిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ బీవీ రమణ ఒకరికి ఒక రోజు జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా, మిగిలిన నలుగురికి కలిపి రూ.3000 జరిమానా విధించినట్లు తెలిపారు.

అక్రమాలపై విచారణ

తిప్పర్తి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : పీఎంశ్రీ నిధులను వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించిన మండల స్థాయి అధికారితో పాటు ప్రధానోపాధ్యాయుడిపై విచారణ చేస్తున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలకేంద్రంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలతో పాటు ఇండ్లూరు ప్రభుత్వ పాఠశాలలను పీఎంశ్రీ పథకానికి ఎంపిక చేశారు. ఈ క్రమంలో తిప్పర్తి హైస్కూల్‌కు రూ.8,78,490 నిధులు రాగా కాగా ల్యాబ్, గ్రంథాలయం కోసం మరో రూ.14.33 లక్షలు మంజూరయ్యాయి. ఇండ్లూరు ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.6.04 లక్షలతో పాటు అదనపు గదులకు మరో రూ 9.45లక్షలు మంజూరు చేశారు. కాగా ఈ నిధులను వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లించుకున్నారన్న ఆరోపణలపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

నాబార్డు సహకారంతో సొసైటీలు మరింత బలోపేతం

● డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నాబార్డు సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 108 సొసైటీలను మరింత బలోపేతం చేస్తామని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాబార్డు సీజీఎం ఉదయ భాస్కర్ శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. డీసీసీబీతో పాటు సొసైటీల అభివృద్ధిలో నాబార్డు పాత్ర ఎంతో ఉందని, భవిష్యత్తులో ఇదేవిధంగా సహకరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో మరో ఆరు కొత్త బ్రాంచీల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ప్రాథమిక సహకార సంఘాలకు సంబంధించి కొత్త నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరుతూ సీజీఎంకు వినతిపత్రం అందించారు. అనంతరం సీజీఎం ఉదయభాస్కర్ మాట్లాడుతూ డీసీసీబీని సందర్శించడం ఆనందంగా ఉందని, డీసీసీబీతో పాటు సొసైటీలు అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లోనూ నాబార్డు సహకారం మరింత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సీఈవో శంకర్‌రావు, నాబార్డు డీడీఎంలు, బ్యాంకు డీజీఎంలు, ఏజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

సోలార్‌పవర్‌తో ఈవీ వాహనాలకు మేలు

● తెలంగాణ నాబార్డు సీజీఎం ఉదయభాస్కర్



ఎఫ్‌పీవోను పరిశీలిస్తున్న నాబార్డు సీజీఎం ఉదయభాస్కర్

కట్టంగూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): సోలార్ పవర్ సిస్టమ్ ద్వారా ఈవీ వాహనాలకు మేలు కలుగుతుందని తెలంగాణ నాబార్డు సీజీఎం ఉదయభాస్కర్ అన్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని అయిటిపాములలో కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తరఫున నిర్వహిస్తున్న ఈవీ చార్జింగ్ స్టేషన్ ఆఫ్ గ్రిడ్ సోలార్ సిస్టమ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవోలో జరుగుతున్న అన్ని రకాల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌పీవోలు రైతులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కృషి వికాస్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిరుద్యోగ యువతకు మేలు చేస్తుందన్నారు. సోలార్ పవర్ సిస్టమ్ ద్వారా ఈవీ వాహనాలకు పెద్ద ఎత్తున మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు నల్లగొండ డీడీఎం వినయ్‌కుమార్, సూర్యాపేట డీడీఎం రవీందర్‌నాయక్, కట్టంగూరు ఎఫ్‌పీవో చైర్మన్ చెవుగోని సైదమ్మ, అడ్వైజర్ నంద్యాల నర్సింహారెడ్డి, ఐఆర్‌డీఎస్ అధ్యక్షుడు రమేష్, సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఏఓయూతో ఉన్నత విద్య అవకాశాలు

● యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్



కోదాడలో మాట్లాడుతున్న డాక్టర్ బి. ధర్మానాయక్

హుజూర్‌నగర్, కోదాడటౌన్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఎంతోమందికి ఉన్నతవిద్య అవకాశాలు లభిస్తున్నాయని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బి.ధర్మానాయక్ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడ పట్టణాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కోదాడ కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న స్టడీ సెంటర్‌కు రీజినల్ స్టడీ సెంటర్‌ను మంజూరు చేసినందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు యూనివర్సిటీ అడ్మిషన్ల గడువు పెంచినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కేఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కంభంపాటి యాదగిరి, జర్నలిజం ప్రొఫెసర్ గిరిగౌడ్, వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కోఆర్డినేటర్ సైదులు, సైదిరెడ్డి, బాలరాజు, సైదా పాల్గొన్నారు.

వరుస వర్షాలతో పత్తికి జీవం

● కాతకు వచ్చిన పత్తి చేలు..
● దరి చేరని తెగుళ్లు.. రైతులలో ఆనందం



వర్షం అనుకూలించడంతో పూత, కాత దశకు వచ్చిన పత్తి చేను

చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో పత్తి చేలు కాతకు వచ్చాయి. గత పక్షం రోజులుగా కురిసిన ఒక మోస్తరు వర్షాలకు పత్తి పంటకు జీవం పోయడంతో పాటు ఏపుగా వచ్చాయి. వర్షంతో పత్తి పంటకు ఎలాంటి నష్టం జరక్కపోవడం, తెగుళ్ల కూడా దరి చేరక పోవడం వంటి పరిణామాలతో రైతులలో ఆనందం వ్యక్తమవుతోంది. పత్తి చేలలో అక్కడక్కడ నిలిచిన వర్షపు నీటిని తొలగించి ముందు జాగ్రత్తగా అవసరమైన మందులను వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పిచికారి చేస్తున్నారు. చౌటుప్పల్ ఏవో ముత్యాల నాగరాజు పర్యవేక్షణలో క్లస్టర్లలోని ఏఈవోలు గ్రామాలు తిరుగుతూ పత్తి చేలకు సంబంధించిన సూచనలు, సలహాలను రైతులకు అందిస్తున్నారు. మునిసిపాలిటీతో పాటు రూరల్ మండలంలో 10,500ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. మే, జూన్ మాసాల్లో పత్తి విత్తనాలను విత్తిన చేలకు కాయలు బలంగా వచ్చాయని రైతులు తెలిపారు. అన్ని రకాలుగా అనువైన నల్లరేగడి భూముల్లో ఒక్కో పత్తి మొక్కకు 100కు పైగా కాయలు వచ్చే అవకాశం ఉంటుందని రైతుల అంచనా. వచ్చే నెల చివరి నాటికి పత్తి పంట చేతికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒక మోస్తారుగా కురిసిన వర్షాలకు పత్తి పంటకు ఎలాంటి తెగుళ్ల సోకలేదని. దీంతో అదనపు భారం కూడ తగ్గిపోయిందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.8100 ఉండడంతో పత్తి చేల సంరక్షణ పట్ల రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈసారి పత్తి పంట దిగుబడి అధికంగా వచ్చి ఆదాయం పెరిగే అవకాశాలు ఉంటాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చౌటుప్పల్ మండలంలో సాగు ఇలా..

మండలంలో ప్రధానంగా ఆరెగూడెం, కాట్రేవు, పంతంగి, ఎస్.లింగోటం, నేలపట్ల, జైకేసారం, కుంట్లగూడెం, చిన్నకొండూరు, పెద్దకొండూరు, శేరిల్లా, మశీద్ గూడెం, నక్కలగూడెం, తమ్మలోనిబావి, తంగడపల్లి, లింగోజిగూడ, లక్కారం, చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేశారు. గత సంవత్సరం 11,500 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఈ సారి 10,500 ఎకరాలలో పత్తి సాగు చేశారు. గత సంవత్సరం కంటే ఈ సారి 1000 ఎకరాలలో తక్కువగా పత్తి సాగు చేశారు.

రెండు నెలలు ముఖం చాటేసిన వరుణుడు

జూన్, జూలై మాసాల్లో వరుణుడు ముఖం చాటేయడంతో ఎండలు దంచికొట్టాయి. ఈ ఎండలకు పత్తి చేలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పాదుల్లోనే మాడిపోయిన విత్తనాల స్థానంలో మళ్లీ విత్తనాలను పెట్టవలసి వచ్చింది. దీంతో రైతులకు అదనపు భారం పడింది. అక్కడక్కడ పత్తి మొలకలు సైతం ఎండి పోయాయి. పత్తి చేలు ఎండి పోయే దశలో కురిసిన వర్షాలతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆగస్టు మాసంలో కురిసిన వర్షాలు పత్తి చేలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

పత్తి చేలకు ఉపయోగపడిన వర్షం



పక్షం రోజులుగా కురిసిన వర్షం పత్తి చేలకు ఎంతగానో ఉపయోగపడింది. ఎర్రటి ఎండలకు పత్తి చేలు ఎండి పోయే దశలో కురిసిన వర్షాలు జీవం పోశాయి. వర్షాలు కురియకుంటే తీవ్ర నష్టం వాటిల్లేది. ఇప్పటి వరకు ఎలాంటి తెగుళ్ల కూడ సోకలేదు. రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాం. మంచి దిగుబడి వస్తుందని ఆశిస్తున్నాం.

-డిల్లీ చంద్రకళ, మహిళా రైతు, డైరెక్టర్, ఏఎంసీ, చౌటుప్పల్

పత్తి చెట్టుకు50నుంచి 75 కాయలు వస్తాయి



నల్ల రేగడి భూముల్లో ఒక్కో పత్తి చెట్టు కు 50 నుంచి 75 కాయల వరకు వస్తాయి. ఎర్ర భూమి, దుబ్బ భూముల్లో 25 నుంచి 50 కాయలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదునులో వర్షాలు కురియడంతో పాటు సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకున్న పక్షంలో పత్తి చేలు బలంగా పెరగడంతో పాటు కాయల సంఖ్య కూడ గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. పత్తి దిగుబడి దసరా పండుగ వరకు వస్తుంది. అరుదుగా కురిసిన వర్షాలకు ఈ సారి తెగుళ్ల సోకలేదు. ఈ నెలలో కురిసిన కురిసిన పత్తి చేలకు ఎంతగానో మేలు చేశాయి. రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలను అందిస్తున్నాం.

-మస్కు శంకరయ్య, ఏఈవో, జైకేసారం క్లస్టర్, చౌటుప్పల్

పొడి ఎండతో తెగుళ్ల నుంచి రక్షణ

వర్షాలు నిలిచి పోయి పొడి ఎండ వస్తుండడంతో పత్తి చేలకు తెగుళ్ల నుంచి కొద్దిగా రక్షణ ఏర్పడిందని చెప్పవచ్చు. సస్యరక్షణ చర్యలలో బాగంగా అవసరమైన మందులను పిచికారి చేసేందుకు పొడి ఎండ ఉపయోగపడుతుంది. కొంత మంది రైతులు డ్రోన్‌ల సాయంతో మందులను పిచికారీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

రాచకొండ ఎత్తిపోతల పథకమే శరణ్యం

రైతు సంఘం పూర్వ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి



సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించేందుకు రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని రైతు సంఘం జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, విశ్రాంత ఇంజనీర్ల ఫోరం నాయకుడు ఇంద్రసేనారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.జహంగీర్ కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రాచకొండ ఎత్తిపోతల పథకంపై సదస్సు నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో మల్లారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సాగునీటి సౌకర్యం లేక సకాలంలో వర్షాలు లేక ఈ ప్రాంతమంతా కరువు కోరల్లో చిక్కుకుందని తెలిపారు. ఒక సంవత్సరం వర్షం పడితే నాలుగు సంవత్సరాలు కరువు బారిన పడి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పేరుతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా శివన్నగూడెం చెరువులను నింపి అక్కడి నుంచి లిఫ్టులద్వారా మండలానికి సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేయ తలపెట్టిన రాచకొండ ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ప్రభుత్వం ఆమోదించలేదని అన్నారు. ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. శివన్న గూడెం రిజర్వాయర్ పూర్తికానిదే నారాయణపురం మండలంలోని గిరిజన తండాలకు ఇతర గ్రామాలకు నీళ్ల వచ్చే పరిస్థితి లేదని, మిట్ట ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతాలకు లిఫ్ట్ ద్వారానే సాగునీరు అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చదువుకున్న నిరుద్యోగులు సైతం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాచకొండలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంతంలో సాగు తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వలసలు ఆగాలంటే సాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, గుంటోజు శ్రీనివాస్‌చారి, దోడ యాదిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగాని పెద్దలు, మల్లెపల్లి లలిత, చింతకాయల నరసింహ, పిట్టరాములు, ఐతరాజు గాలయ్య పాల్గొన్నారు

సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లు

● 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
● మూసీకి తగ్గిన వరద ఉధృతి



నాగార్జునసాగర్ నుంచి దిగువకు కృష్ణమ్మ పరవళ్లు

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. సాగర్‌కు ఎగువ నుంచి 4,31,678 క్యూసెక్కుల నీరువచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, శుక్రవారం 583.50 అడుగులుగా(293.1090టీఎంసీ లు) నమోదైంది. సాగర్ నుంచి మొత్తం 4,04,993 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తుండగా, ఎగువనుంచి 4,31,678 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

మూసీకి తగ్గిన వరద ఉధృతి

ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గిపోవడంతో నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ రిజర్వాయర్‌కు వరద తగ్గుముఖం పట్టింది. ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు 14 రోజులుగా మూసీ ఉధృతంగా ప్రవహించి భారీగా వరద చేరడంతో 13 రోజులపాటు ప్రాజెక్టు క్రస్టుగేట్లు ఎత్తి వరదను దిగువ మూసీకి వదిలారు. ఎగువనుంచి 3,891.36 క్యూసెక్కుల వరద వస్తుండగా, ఒక గేటు నుంచి 640.79క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 645 అడుగుల(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు శుక్రవారం సాయంత్రానికి 643.25 అడుగులుగా(4టీఎంసీలు) నమోదైంది. ప్రాజెక్టు కుడి, ఎడమకాల్వల ఆయకట్టుకు 526.19 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది.



కేతేపల్లి పరిధిలో నిండుకుండలా మూసీ

జయశంకర్ మూడు తరాల ఉద్యమ వంతెన

● తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య



స్మారకోపన్యాస సమావేశ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య

మిర్యాలగూడ, ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): ఆచార్య జయశంకర్ మూడుతరాల తెలంగాణ ఉద్యమానికి వంతెనగా మారి తీరం చేర్చిన వైతాళికుడని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం టీవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ 14వ స్మారకోపన్యాసం కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం దోపిడీ విధానాలు కొనసాగుతాయని విద్యావంతులు మౌనంగా ఉంటే భవిష్యత్తు సమాజాన్ని కాపడలేమని ముందుగానే సమాజాన్ని చైతన్యవంతం చేసిన మేధావి అని అన్నారు. దేశంలోని నేల, నీరు, అడవులు కార్మిక మానవశక్తులను పాలకులు స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారపోస్తున్నారని ఆరోపించారు. విధ్వంసక పాలనా విధానాలపై జయశంకర్ చూపిన బాటలో నడుస్తూ చారిత్రక ప్రాధాన్యత, వర్తమాన పోరాట పటిమ కలిగిన సంస్థగా టీవీవీ పనిచేస్తుందని అన్నారు. హైద్రాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేట్, ఈసీ ఆడిటోరియంలో ఆగస్టు 24వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు జయశంకర్ స్మారకోపన్యాస సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి టీవీవీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీవీవీ రాష్ట్ర నాయకులు బెల్లకొండ హరికృష్ణ, నారాయణరెడ్డి, డేగవీటి, రాముడుశర్మ, సింధు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలిలా!

వినాయక చవితిని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీ నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్సవకమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు సూచిస్తున్నారు. గణేష్ మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను జారీ చేసేందుకు యంత్రాంగం సిద్ధమవుతుంది. ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిష్ఠించే విగ్రహాలఎత్తు, మండపం ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం తదిత ర వివరాలతో కూడిన సమాచారాన్ని దరఖాస్తులో సమర్పించాల్సి ఉంటుంది. అన్ని వివరాలు సక్రమంగా ఉంటే అనుమతి తో పాటు క్యూఆర్ కోడ్‌ను అధికారులు జారీ చేస్తారు.

- (ఆంధ్రజ్యోతి, చండూరు)

దరఖాస్తు చేసుకోవడం ఎలా?

మండపం ఏర్పాటు కోసం పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి. పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. https://policeportal.ts police.gov.in వెబ్‌సైట్‌లో అనుమతి కోసం వివరాలను నమోదు చేసుకోవాలి. దరఖాస్తు ప్రక్రియ ఆధారంగానే అనుమతులు జారీ అవుతాయి. మండపాల్లో



పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసు సూచనలను విధిగా ప్రదర్శించాలి.

ఘర్షణలకు తావివ్వొద్దు

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి. ఎత్తయిన గణేష్ విగ్రహాలు పెట్టేవారు విద్యుత్ వైర్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. యువత స్నేహపూర్వకంగా మెలగాలి. ఘర్షణలకు తావివ్వకుండా పోలీసుల సూచనలు పాటించాలి. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు.

- ఎన్ వెంకన్న, ఎస్ఐ, చండూరు

- విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం
- రూ.500 డీడీ చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్

విద్యుత్ అధికారుల సూచనలు

- గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎత్తయిన విగ్రహాలు తీసుకు వచ్చేటప్పుడు విద్యుత్ లైన్లు అడ్డం వస్తే అధికారులకు తెలియజేసి విద్యుత్ సరఫరాను నిలిపివేసిన అనంతరం తీసుకెళ్లాలి.
- మండపాల వద్ద విద్యుత్ సరఫరాకు రూ.500 డీడీని విద్యుత్‌శాఖకు చెల్లిస్తే అనుమతి ఇస్తారు.
- వర్షాకాలం కాబట్టి మండపాల వద్ద ఇనుప పైపులతో మండపం నిర్మించుకుంటే, విద్యుత్ వైర్‌ను పైపులకు చుట్టవద్దు.
- మండపానికి విద్యుత్ సరఫరా చేసే వైర్ నాణ్యమైనది మాత్రమే వాడాలి. అతుకుల వైర్‌ను వాడవద్దు. గణేష్ మండపాలకు, విగ్రహాలకు చిన్న చిన్న లైట్లు వాడకూడదు. విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది.
- మైక్‌సెట్‌లు, సౌండ్ బాక్స్‌లు పెట్టే దగ్గర అనుభవజ్ఞులైన మెకానిక్‌లతోనే ఏర్పాటు చేపించాలి.
- కమిటీ సభ్యులకు ఏమైనా విద్యుత్ ప్రమాదం జరిగినా, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉన్నా టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేయాలి.

పోలీసుల సూచనలు పాటించాలి

- గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే.
- ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
- గణేష్ మండపాలు ప్రజా రవాణా, ఎమర్జెన్సీ వాహనాలు,ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- మండపం స్థలంకోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.
- రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ స్పీకర్లు వినియోగించాలి.
- డీజేలకు అనుమతి లేదు.
- గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు చేయడం, అన్యమతస్థులను కించపరిచేలా ప్రసంగించడం, పాటలు పాడటం పూర్తిగా నిషేధం.
- ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలి.

జిల్లా స్థాయి యోగా పోటీలు రేపు

నల్లగొండ స్పోర్ట్స్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న తేదీన నల్లగొండ పట్టణంలోని సీపీఎం భవన్‌లో జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల వారీగా ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 9గంటలలోపు బోనఫైడ్, ఆధార్ కార్డు పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు 9885140616 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా బద్రునాయక్



నల్లగొండ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ ఇరిగేషన్ సర్కిల్ నూతన ఎస్ఈగా ధారావత్ బద్రునాయక్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బద్రునాయక్ గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాలో పలు ప్రాంతాల్లో పనిచేసి మంచిగుర్తింపు పొందారు. ఈసందర్భంగా బద్రునాయక్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయంలోని అసిస్టెంట్ ఇంజనీర్ రాజారత్నం, టెక్నికల్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది ఎస్ఈని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలి

నల్లగొండ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య అన్నారు. నల్లగొండలోని సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరుకాపులందరూ ఒకతాటిపై వచ్చి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఇంద్రయ్య, పందిరి వేణు, సత్యనారాయణ, కేశవులు, చంద్రశేఖర్, చంద్రయ్య, శ్యాంసుందర్, భాస్కర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

కట్టంగూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు, బెట్టింగ్ యాప్స్‌లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్, చెర్వుఅన్నారం మాజీ సర్పంచ్ నంద్యాల చైతన్య నర్సిరెడ్డి, పాఠశాల హెచ్ఎం కందాల రమ భరత్‌తేజ, సైదులు, గోపి, మల్లేష్, సురేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యేలు వేముల వీరేశం, జైవీర్‌రెడ్డి

నకిరేకల్, కట్టంగూరు, చిట్యాల, చిట్యాలరూరల్, మాడ్గులపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఊరూరా పనుల జాతరలో భాగంగా శుక్రవారం నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎరువుల కొరతను సృష్టించిందని, అయినా తగినంత యూరియా అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడంతో



మాడ్గులపల్లి: దర్మపురంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పాటు సన్నబియ్యం పంపిణీ చేసి పేదల ఆకలిని తీర్చుతుందని అన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు, పేదలకు సొంత ఇంటి కలనేరవేర్చటం కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు.

● నకిరేకల్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో రూ20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం, కడపర్తి గ్రామంలో అంగన్‌వాడీ భవనం, కట్టంగూరు మండలంలోని ఇస్మాయిల్‌పల్లిలో గ్రామపంచాయతీ భవనం, చిట్యాల మండలం వట్టిమర్తిలో గ్రామపంచాయతీ భవనం, బొంగోనిచెర్వులో సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే చరిత్రలో నిలిచాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు మూడేళ్లకే కూలిపోయిందని విమర్శించారు. ఇస్మాయిల్‌పల్లిలో ఇస్మాయిల్‌పల్లిలో నూతన బోరు మోటార్‌ను ప్రారంభించారు. చిట్యాల కనకదుర్గ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఆయన సతీమణి పుష్పతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో 108 లీటర్ల ఆవుపాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, పీఆర్‌డీఈ కొండయ్య, ఏఈ సంపత్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సతీష్, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీవో స్వరూపరాణి, మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి మండలంలోని దర్మపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, నాయకులు సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదయ్య, శంకర్, మోహన్, కార్తిక్, దశరథ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : గొల్లగూడెం గ్రామంలో జీపీ కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో పశువుల పాక మంజూరైన లబ్ధిదారుడైన రైతుకు మండల పనుల జాతర ప్రత్యేక అధికారి ఎండీ వాజిద్‌అలీ మంజూరు పత్రాన్ని అందజేసి పాకకు ముగ్గు వేసి భూమి పూజ చేశారు. ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న పనుల జాతరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కొత్త పనులు గుర్తించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో మున్నయ్య, ఏపీవో జయరాజు, ఈసీ వివేక్, టెక్నికల్ అసిస్టెంట్ చారి, నరసింహ, గ్రామ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి



బాలుర హాస్టల్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి హరీష్

కేతేపల్లి, ఆగస్టు22 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ జె. హరీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం కేతేపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహం, మండలంలోని కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వంటల నాణ్యతను పరిశీలించారు. తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు, భోజన హాలు, తాగునీటి వసతి తదితర అంశాలపై విద్యార్థులు, పాఠశాల బోధనా సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఇప్పలగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ గ్రామానికి మంజూరైన ఇళ్లు, వాటి నిర్మాణ స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎంపీవో నాగలక్ష్మి ఉన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

కేతేపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసే మండపాల్లో గణేష్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి సూచించారు. కేతేపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్‌శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి అనుమతులు పొందాలన్నారు. నిబంధనలకు అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌ఐ యు.సతీష్ వర్మ, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

మర్రిగూడ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని యూఎస్‌పీసీ ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ సభ్యుడు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కసిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మర్రిగూడలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ రిపోర్ట్ ఆమోదించి పీఆర్‌సీని అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గిరి యాదయ్య, నాగవరం శ్రీనివాసరావు, కృష్ణయ్య, వెంకట్ కుమార్, స్వప్న, బండారు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మాడ్గులపల్లి ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని చెరువుపల్లి, దాచారం, నారాయణపురం, కేశవాపురం, మాచినపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. దాచారం, నారాయణపురం మధ్య హైలెవర్ బ్రిడ్జి నిర్మించాలని, చెరువుపల్లి, కేశవపురం గ్రామాల మధ్యలో ఉన్న వాగు పొంగిపొర్లడంతో రోడ్డు తెగిపోయిందని, అధికారులు వెంటనే శాశ్వత నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీకర్, నాగయ్య, నాగమణి, మల్లారెడ్డి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాతో బహుళ ప్రయోజనాలు : ఏవో

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నానోయూరియా వాడకంతో రైతులకు బహుళ ప్రయోజనాలు కలగనున్నాయని ఏవో కె.గౌతమ్ అన్నారు. నార్కట్‌పల్లిలో శుక్రవారం రైతులకు నానోయూరియా వాడకం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఇది ద్రవ రూపంలో ఉంటుందని, సూక్ష్మరూపంలో ఉండటం వల్ల తక్కువ మోతాదులో వాడినా ఎక్కువ ప్రభావితంగా ఉంటుందని తెలిపారు. నానో యూరియా ఒక్క బాటిల్‌తో సుమారు ఎకరం విస్తీర్ణానికి వరి పొలానికి నత్రజనిని అందిస్తుందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాన్ని కష్టాన్ని తగ్గించే ద్రవరూపంలో ఉన్న ఎరువే నానోయూరియా అని రైతులందరూ నిస్సందేహంగా వాడవచ్చని ఆయన సూచించారు.

పీహెచ్‌సీని తరలించవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

మర్రిగూడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్నగూడెంకు తరలించవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీని మార్పు చేయడం కంటే శివన్నగూడెం గ్రామంలో మరో పీహెచ్‌సీని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలందించాలని కోరారు. మర్రిగూడెం మండలము ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైనందున ఈ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య, రమేష్, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట కింద బీటీ రోడ్డు వేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పెద్ద చెరువు మినీట్యాంక్ బండ్‌గా మారనున్న నేపథ్యంలో మెయిన్ రోడ్డు నుంచి చౌటబావి వరకు బీటీ రోడ్డును వేయాలని ఎంపీటీసీల జిల్లా ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎస్‌కే సమద్, ప్రజ్ఞాపురం సత్తి కోరారు. శుక్రవారం నల్లగొండలోని ఐబీ డీఈఈ శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెర్వుకట్ట మీదుగా చౌటబావి గ్రామస్థులు ద్విచక్ర వాహనాలపై నడక దారిలో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారని, మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చిన అనంతరం వాహనాల రాకపోకలకు వీలుగా కట్ట కింద చౌటబావి వరకు బీటీ రోడ్డును వేయాలని కోరారు.

వైభవంగా పెద్దమ్మ బోనాలు

చిట్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): చిట్యాలలో శుక్రవారం యాదవులు పెద్దమ్మ, చౌడమ్మ, బీరప్ప బోనాలు వైభవంగా నిర్వహించారు. పసుపు, కుంకుమలు, వేపాకులు, మామిడాకుల తోరణాలతో అలంకరించిన బోనాలను డోలు వాయిద్యాలు ఊరేగిస్తూ వెళుతూ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పోతురాజుల విన్యాసాలు, శివసత్తులు ఆటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడల మల్లేష్, జడల చినమల్లయ్య, ఏర్పుల పరమేశం, సాగర్ల గోవర్ధన్, మెండె సైదులు, కడారి దేవి, ఏళ్ల శేఖర్, సైదులు, శ్రీశైలం పాల్గొన్నారు.

కుల వివక్షకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): చిట్యాల పట్టణంలో కులవివక్షకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలనీ కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాలలో బోనాల ఉత్సవాల్లో జరిగిన రెండు సామాజిక వర్గాల మధ్య దాడి జరిగిందని, పోలీసులు ఇరువర్గాలతో మాట్లాడి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో నాయకులు వంటేపాక కృష్ణ, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి నుంచి మునుగోడుకు బస్సు సౌకర్యం

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి డిపో నుంచి మునుగోడుకు ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ప్రతీ రోజు నార్కట్‌పల్లి నుంచి బయలుదేరి చిట్యాల, ఉరుమడ్ల మీదుగా మునుగోడుకు రెండు ట్రిప్పులు నడవనుంది. ఉదయం 7 గంటలు, సాయంత్రం 5గంటలకు బస్సు నడవనుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మర్రిగూడ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖుదాభక్షపల్లి గ్రామంలోని ట్యూషన్ విద్యార్థులకు బెతెల్ గాస్పల్ చర్చి ఆధ్వర్యంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ శుక్రవారం ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బూడిద కృష్ణయ్య, జ్యోతి కలిసి పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య కృష్ణ రాములు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

పీఆర్‌సీ ప్రకటించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిశారు.కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకుడు మర్యాద అమృతారెడ్డి, మండల అధ్యక్షుడు పల్లగొర్ల విష్ణు, శ్రీనివాస్, మురళి తదతరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ఫుడ్ ఫెస్ట్

కనగల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కనగల్ మోడల్ స్కూల్‌లో సోమవారం పీఎంశ్రీ, ఏక్ భారత్‌శ్రేష్ఠ్ భారత్‌లో భాగంగా శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ రకాల వంటకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజీహా తబస్సుమ్, రాధిక, వరలక్ష్మి, రాజేందర్, రాజు, లూర్దురెడ్డి పాల్గొన్నారు.

మార్వాడీ గోబ్యాక్ బంద్ ప్రశాంతం

నల్లగొండ, నార్కట్‌పల్లి, కట్టంగూరు, చిట్యాల, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మార్వాడీ గో బ్యాక్ అనే నినాదంతో శుక్రవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసి నిరసన వ్యక్తంచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ముందస్తు అనుమతి లేకుండా నల్లగొండ జిల్లా కేంద్రంలో వ్యాపారులు ర్యాలీ నిర్వహిస్తుండటతో పోలీసులు అరెస్టుచేసి టూ టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ ర్యాలీలను ఆపాలని పోలీసులు సూచించారు. ఆయా సంఘాల నాయకులు దైద రాఘవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో గోబ్యాక్ మార్వాడీ ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని మార్వాడీల వ్యాపారాలను నియంత్రించాలన్నారు. రాబోయే రోజుల్లో మార్వాడీ గో బ్యాక్ నినాదాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు దైద రాఘవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మురళీకృష్ణ, అబ్బాస్ సమీన్, ఖలీం, కరుణాకర్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లిలో స్థానిక వర్తక వ్యాపారస్తులు బంద్ పాటించారు. ఉదయం నుంచే దుకాణాలు మూసివేసి మన ఊరు- మన దుకాణం ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ తమ నిరసనను ప్రకటించారు. అనంతరం నల్లగొండ క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నార్కట్‌పల్లి వృత్తి, వ్యాపారుల, వర్తక సంఘాల అధ్యక్షుడు బోడ వెంకన్న మాట్లాడుతూ నాణ్యత లేని వస్తువులను తక్కువ ధరకు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కొప్పు అంజన్‌కుమార్, బోయపల్లి శ్రవణ్‌కుమార్, పసునూరి శివరాం, గజ్జెల వెంకట్, పల్లెర్ల నాగరాజు, మహేందర్, శ్రీను, దశరథ, ఉపేందర్, లింగస్వామి, సంతోష్, సత్యం, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండలో నిరసన ర్యాలీలో పాల్గొన్న వ్యాపారులు

● కట్టంగూరులో మార్వాడీ ర్యాలీ నిర్వహించి బంద్ ప్రశాంతంగా పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్థులు గుడిపాటి శివప్రసాద్, మిట్టపల్లి శ్రీను, గోపాల్‌రెడ్డి, పెద్ది శైలేందర్, కర్నాటి సత్యనారాయణ, వీరేశం, సుంకరబోయిన శ్రీను, గంగాధర్, బొడ్డుపల్లి మహేష్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాలలో వ్యాపారస్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. నకిలీ వస్తువులు తక్కువ ధరకు విక్రయిస్తూ మార్కెట్‌ను నాశనం చేస్తున్న మార్వాడీలు వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్థులు పొలిశెట్టి రాజు, జెల్లా విజయ్, పూసల ఉపేందర్, ఇరుపాల భద్రయ్య, పొలిశెట్టి శివ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా

(5వ పేజీ తరువాయి)

అందించేందుకు అన్ని మండలాల్లో ఏర్పాట్లు చేయడంతో పాటు ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎరువుల సరఫరాపై పర్యవేక్షణ ఎలా చేస్తున్నారు?

జేడీఏ: వానాకాలం ప్రారంభంలోనే కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశాం. రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, ఆ టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసేలా ఏర్పాటు చేశాం. కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. మేం నిరంతరం అన్ని మండలాలకు ఫోన్‌లు చేసి ఎరువుల గురించి పర్యవేక్షణ చేస్తున్నాం. ఎమ్మార్పీకి మించి ఎక్కడా విక్రయించకుండా చర్యలు తీసుకున్నాం. యూరియాను ఒక్క రూపాయి కూడా అధికంగా ఇవ్వకుండా రైతులు కొనుగోలు చేయడంతో పాటు బిల్లులను తీసుకోవాలి.

రెండున్నర నెలలుగా ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించేలా చర్యలు తీసుకుంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. ఎరువులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోంది.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా అందించారు?

జేడీఏ: వానాకాలం సీజన్‌లో జిల్లాకు 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటికే 46వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. ఈ నెలాఖరులోగా మరో 5వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది. వచ్చే 5వేల మెట్రిక్ టన్నుల యూరియా కాకుండా శనివారం 520మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తున్నాం. అదేవిధంగా ఆదివారం 1,500 మెట్రిక్ టన్నుల రానుండగా, సోమవారం పంపిణీ చేస్తాం. రైతులకు ఎరువుల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

బత్తాయి మార్కెట్ ఎత్తేసినట్లేనా?

(5వపేజీ తరువాయి)

బత్తాయి కాయల విక్రయాలు పెద్దగా జరగలేదు. ప్రధానంగా గత పదేళ్ల నుంచి జిల్లాలో బత్తాయి జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామనే నాయకుల హామీ నెరవేరడం లేదు. కోల్డ్‌స్టోరేజీ ఉంటే బత్తాయికి ధర లేనప్పుడు గోదాముల్లో నిల్వ చేసుకొని ధర వచ్చినప్పుడు కాయను విక్రయించుకునే అవకాశం రైతులకు ఉంటుంది. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం సైతం కోల్డ్‌స్టోరేజీ, జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటును పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో బత్తాయి రైతులు రోజురోజుకూ ఆందోళనకు గురవుతున్నారు. రానున్న రోజుల్లో బత్తాయి



జిల్లా కేంద్రంలో వెలవెలబోతున్న బత్తాయి మార్కెట్

తోటలను విస్తరించుకోవాలా? లేక తగ్గించుకోవాలా? అనే సందేహంలో రైతులు ఉన్నారు. పాత తోటల స్థానంలో కొత్త తోటలను ఏర్పాటు చేసుకోవాలంటే వెనుకంజ వేసే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారిస్తుందా? లేదా? అని బత్తాయి రైతులు ఎదురుచూస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నకిరేకల్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30వ తేదీలోపు అన్ని బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలోని సమస్యలపై ఈ నెల 25వ తేదీన కమిషనర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మురళిమోహన్, సైదులు, వెంకటేశ్వర్లు, మహేష్‌రెడ్డి, వేణుమాధవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

నల్లగొండ: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్ అన్నారు. నల్లగొండ మండలంలోని దోమలపల్లి జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన నేషనల్ నామ్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, సీఈవో గోనారెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదాబాబ, పల్‌రెడ్డి నర్సిరెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, పాల్గొన్నారు.

పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ రూరల్: పట్టణంలోని నడ్డివారిగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్వహించనున్న నడ్డివారిగూడెం పాదయాత్ర కరపత్రాన్ని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 25న నడ్డివారిగూడెం నుంచి మునిసిపల్ కార్యాలయం వరకు నిర్వహించే పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లేష్, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహేష్ కుటుంబానికి దాతల ఆర్థిక సాయం

శాలిగౌరారం: ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న శాలిగౌరారం నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు, కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేష్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. విశ్రాంత వ్యాయామ పీడీ విజయ్‌కుమార్ రూ.35 వేలు, పీఆర్టీయూ మండల శాఖ తరఫున రూ.22.300, శాలిగౌరారం లయన్స్ క్లబ్ సభ్యులు రూ.21,500, రామగిరి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు నిమ్మల మధు, మహేష్ క్లాస్‌మేట్లు రూ. 25 వేలు పవన్‌సాయి హాస్పటల్ ఎండీ ఆలేటి శ్రీనివాస్ రూ.10వేలు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లేపల్లి స్వామిగౌడ్ రూ.10వేలు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు నర్సింహ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ

కేతేపల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో తోడ్పాటునందించేదుకు ఆర్థికంగా కలిగిన వారు ముందుకు రావాలని సెయింట్ ఎలిజబెత్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల కరస్పాడెంట్ సుపీరియర్ సిస్టర్ సుందరి కోరారు. కేతేపల్లికి చెందిన సెయింట్ ఎలిజబెత్ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, రియల్ ఎస్టేట్ వ్యాపారి అవ్వారి ఆంథోని పాఠశాల విద్యార్థుల కోసం సమకూర్చిన వంద స్టీల్ వాటర్ బాటిళ్లను ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు.

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	583.50 (293.1090)	3,54,718	4,31,678
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.25 (4.00)	1,227	3,891
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	165.948 (32.837)	3,70,063	3,41,504

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220



బత్తాయి మార్కెట్ ఎత్తేసినట్లేనా?

- ఏళ్ల తరబడిగా క్రయ విక్రయాలు లేని వైనం
- మార్కెట్‌కు రాని కొనుగోలుదారులు
- విక్రయానికి ఆసక్తి చూపని రైతులు
- పట్టించుకోని అధికారులు

గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రం నల్లగొండలో ఏర్పాటు చేసిన బత్తాయి మార్కెట్ పూర్తిగా బంద్ అయింది. దాదాపు మార్కెట్‌ను ఎత్తేసినట్లేనని చర్చ సాగుతోంది. రూ.1.70కోట్ల వ్యయం తో ఈ బత్తాయి మార్కెట్‌ను ఏర్పాటుచేయగా, ప్రస్తుతం నిరుపయోగంగా మిగిలింది.

– (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో సూర్యాపేట,యాదాద్రి జిల్లాల్లో పెద్దగా బత్తాయి తోటలు లేవు. ఒక్క నల్లగొండ జిల్లాలో మాత్రమే 42వేల ఎకరాల్లో బత్తాయి తోటలు సాగవుతున్నాయి. పదేళ్ల క్రితం దేశంలోనే నల్లగొండ జిల్లాలో 3లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు ఉండేవి. అందులో అత్యధికభాగం బత్తాయి తోటలదే.అయితే రానురానూ రైతులు సైతం తోటల పెంపకంపై పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. దిగుబడి తగ్గడం, వచ్చిన బత్తాయి కాయకు మార్కెట్ లేకపోవడం, సరైన సమయంలో ధర రాక పోవడం, పెట్టిన పెట్టుబడులు రాకపోవడం వంటివి రైతులకు సమస్యగా మారాయి. మొక్కల నాణ్యత లేకపోవడంతో చెట్టు పచ్చగా ఉండటం తప్ప కాయ దిగుబడి రావడం లేదు. తెగుళ్ల బెడదతో అత్యధికంగా మంగుకాయ రావడం సమస్యగా మారింది. ప్రస్తుతం 42వేల ఎకరాల్లో మిగిలిన బత్తాయి తోటలను రైతులు అష్టకష్టాలు పడి సాగు చేస్తున్నా మార్కెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బత్తాయి మార్కెట్‌పై నీలినీడలు

జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో ఉన్న ఎస్ఎల్‌బీసీలో గత ప్రభుత్వం హయాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బత్తాయి మార్కెట్ యార్డును ప్రారంభించారు. రూ1.70కోట్ల వ్య యంతో బత్తాయి మార్కెట్‌ను 2018,జూన్ 17నఅప్పటి మంత్రులు ప్రారంభించారు.అయితే మార్కెట్ ప్రారంభించిన తొలి నాళ్లలో వా రం పదిరోజులు అరకొరగానే బత్తాయి కొనుగోలు జరిగాయి. ఆ తరువాత కొనుగోలు ప్రక్రియ నిలిచింది. అది కూడా అతి తక్కువగానే. వ్యవసాయ మార్కెట్ అధికారులు పట్టించుకోక పోవడం, కొ నుగోలుదారులు రాకపోవడంతో ఈ మార్కెట్‌పై రైతులకు సైతం నమ్మకం సడలింది. దీంతో గత ఐదారేళ్లుగా కొనుగోళ్ల ప్రక్రియనే లేకుండా పోయింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం జిల్లా కేంద్రంలోని బత్తాయి మార్కెట్‌పై దృష్టి సారించకపోవడంతో రైతులు దళారులనే నమ్ముకుంటున్నారు. కూలీల కొరతతో రైతులు ఇతర రాష్ట్రాలకు చెందిన దళారులకు బత్తాయి కాయలను విక్రయిస్తున్నారు. ఢిల్లీ, కలకత్తా, మహారాష్ట్ర, జైపూర్, హర్యానా వంటి ప్రాంతాలకు చెందిన కొనుగోలుదారులు ఇక్కడి వచ్చి కాయలు కొనుగోలు చేస్తున్నారు. అదే విధంగా హైదరాబాద్ లోని మార్కెట్‌లో కూడా



నూటికి 5శాతం కమీషన్ ఉండటంతో రైతులకు నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతులు దళారులవైపే మొగ్గు చూపుతున్నారు.

కోల్డ్‌స్టోరేజీ, జ్యూస్ ఫ్యాక్టరీ జాడ ఏదీ?

గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం సైతం జిల్లాలో బత్తాయి రైతులను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కరోనా సమయంలో బత్తాయి ఎగుమతికి అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్థానికంగా కూడా

- మిగతా 8వ పేజీలో...

మార్కెట్‌కు రైతులు రావడం లేదు

జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బీసీలో ఉన్న బత్తాయి మార్కెట్‌కు రైతులు రావడం లేదు. దీంతో బత్తాయి కాయల కొనుగోలు జరగడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికీ రైతులు ఇక్కడ బత్తాయిని విక్రయించడం లేదు. రైతులు వస్తే కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తాం. రైతులు రాకపోవడంతో మార్కెట్‌కు వ్యాపారులు కూడా రావడం లేదు.

- ఛాయదేవి, జిల్లా మార్కెటింగ్ ఏడీఎం

రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా

- జిల్లాకు చేరిన 520 మెట్రిక్‌టన్నులు
- రేపు దిగుమతికానున్న మరో 1,500మెట్రిక్‌టన్నులు
- జేడీఏ శ్రవణ్‌కుమార్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వానాకాలం సీజన్‌లో జిల్లాకు మొత్తం 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటి వరకు 46వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశాం.. నాలుగు నెలల ఎరువుల ప్రణాళికను రూపొందించాం. మరో కొద్ది రోజుల పాటు యూరియాను అందించాల్సి ఉంది. కేంద్రం నుంచి అదనంగా యూరియా సరఫరా చేయడానికి నిర్ణయించగా, తెలంగాణకు వచ్చిన కోటాలో జిల్లాకు 4వేల మెట్రిక్ టన్నులు రానుంది.. జిల్లాలో 5.70లక్షల వరకు పత్తి సాగు, 3.50లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మరో 1.50లక్షల ఎకరాల్లో వరి సాగుకానున్న నేపథ్యంలో ఈ రెండు పంటలకు యూరియాను సమృద్ధిగా తెప్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని జేడీఏ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

– (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ప్రస్తుతం యూరియా నిల్వలు ఏ మేరకు ఉన్నాయి?

జేడీఏ: జిల్లాకు శుక్రవారం 520 మెట్రిక్‌టన్నుల యూరియా వచ్చింది. శనివారం అన్ని మండలాలకు చెందిన రైతులందరికీ ఈ యూరియాను పంపిణీ చేస్తాం. రైతులకు సమస్యలు తలెత్తకుండా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ ఎరువులను సరఫరా చేస్తున్నాం. ప్రభుత్వం ప్రతీరోజు జిల్లాకు ఎరువులు సరఫరాను చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఆందోళనకు గురికావొద్దు. అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలి. అధికంగా యూరియాను వినియోగిస్తే భూసారం దెబ్బతిని పంటల దిగుబడి తగ్గుతుంది.

ఆంధ్రజ్యోతి: జిల్లాకు ఇంకా ఎంత యూరియాను దిగుమతి చేసుకుంటున్నారు?

జేడీఏ: జిల్లాకు ఆదివారం మరో 1,500మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కానుంది. కేంద్రం నుంచి సరఫరా అయ్యే యూరియాతో మరింత ఎరువులు జిల్లాకు వస్తాయి. ఆదివారం వచ్చే యూరియాను సోమవారం జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతులకు పంపిణీ చేస్తాం. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎరువులను..

- మిగతా 8వ పేజీలో...

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీచేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్‌డెస్క్, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్‌హెచ్‌వో గదిని, సిబ్బందికి కేటాయించిన కిట్లను, కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిర్యాదులపై వెంటనే విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. బ్లూకోట్స్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు డయల్ 100 కాల్స్‌పై తక్షణం స్పందించాలన్నారు. ప్రతీ రోజు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైం, డయల్ 100పై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదంపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఆయన వెంట ఏఎస్పీ మౌనిక, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ రాము, ఎస్ఐలు గోపాల్‌రావు, సైదులు, సతీష్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ అన్నారు. శుక్రవారం ఎన్జీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని, అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ అధికారులు ఎవరూ ఓటీపీ అడగరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనవసర లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణు, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

వైటీపీఎస్ నిర్వాసితుల త్యాగాన్ని వెలకట్టలేం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ



హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బీఎల్ఆర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వైటీపీఎస్‌కు భూములు ఇచ్చి నిర్వాసితులైన వారి త్యాగాన్ని వెలకట్టలేమని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వైటీపీఎస్ నిర్వాసిత కుటుంబాల్లోని 335 మందికి శుక్రవారం హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, తాతల కాలం నాటి భూమిని రైతులు వైటీపీఎస్‌కు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఆ కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న ఈ ఉద్యోగ నియామక పత్రాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వారు ఇస్తే అడ్డుకున్నామా అని పరోక్షంగా బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి చొరవతో నియామకపత్రాలు అందించగలుగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని అబద్ధపు ప్రచారం చేశారని, తాము నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇస్తున్నామన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 2,800 ఎకరాల్లో నిర్మించిన 4,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ దేశంలోని 22 విద్యుత్ ప్లాంట్లలో అతిపెద్దదని అన్నారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చడంలో వైటీపీఎస్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. వైటీపీఎస్ ప్రాంతంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు డిప్యూటీ సీఎం చొరవచూపాలని కోరారు. నిర్వాసిత కుటుంబాలలో 112 మందికి గత ఏప్రిల్ నెలలో ఉద్యోగ నియామకపత్రాలు పంపిణీ చేశామని, దానికి కొనసాగింపుగా 335 మందిలో జేపీఏలుగా 138మందికి, జూనియర్ అసిస్టెంట్లుగా 53మందికి, ఆఫీస్ సబార్డినేట్లుగా 99, హౌస్‌కీపర్లుగా 45 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జెన్‌కో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

డీఎంహెచ్‌వో శ్రీనివాస్

డిండి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేశారు. డీఎస్‌టీ కాలనీని సందర్శించి మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. నీటిని మరిగించి తాగాలని సూచించారు. పీహెచ్‌సీలో పలు రికార్డులను తనిఖీచేశారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, డాక్టర్ శైలేస్, రుక్సానా, సురేష్, ఆశావర్కర్లు, ప్రాథమిక వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లు

- 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- మూసీకి తగ్గిన వరద ఉధృతి

7

ఎరువుల కొరతను తీర్చాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ, కిసాన్‌మోర్చా నాయకులు

బీజేపీ నాయకులు

నల్లగొండ (కలెక్టరేట్), రామగిరి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎరువుల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూధన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వానాకాలంలో రైతులు పూర్తిస్థాయిలో వరి, పత్తి సాగు చేస్తున్నారని, వారికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయించే, కృత్రిమ కొరతను సృష్టించేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 75వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 33వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందన్నారు. నిజంగానే కొంత యూరియా కొరత ఉందని మంత్రి పొంగులేటి ఒప్పుకుంటుండగా, మంత్రి పొన్నం మాత్రం యూరియా కొరత లేదని, పత్రికలే సృష్టిస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. మంత్రులకు కమీషన్లపై ఉన్న సోయి రైతులపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, నాయకులు బసవ పాపయ్యగౌడ్, మరుపల్లి అంజయ్యయాదవ్, భవనం మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మత రెడ్డి శ్రీదేవిరెడ్డి, అశోక్‌రెడ్డి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, చలమల్ల సీతారాంరెడ్డి, గుండా నవీన్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యాట మధుసూదన్‌రెడ్డి పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం



మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్ పాటించి జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

8

తక్షణమే యూరియా సరఫరా చేయాలి



కట్టంగూరులో సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూరు, నల్లగొండ రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కట్టంగూరులోని అమరుల స్మారక భవనంలో నిర్వహించిన పార్టీ సమావేశం, జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు అవసరం ఉన్న సమయంలో తగినంత సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రానికి 9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందన్నారు. దీంతో రైతులకు సరిపడా యూరియా అందక పీఏసీఎస్‌ల వద్ద పడిగాపులు కాస్తున్నారని వాపోయారు. యూరియా సమస్య పరిష్కారం కోసం ఈనెల 25న జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారుల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమాల్లో నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, సయ్యద్ హాషం, సిహెచ్.లక్ష్మీనారాయణ, పెంజర్ల సైదులు, మురారి మోహన్, ఉట్కూరి యాదయ్య, జాల రమేష్, మాద సైదులు, గడగోజు రవీంద్రచారి, గుడగుంట్ల రామకృష్ణ, ఉట్కూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు యాదగిరి

నల్లగొండ టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఈ నెల 25న ఆర్.కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వీ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీపీ.మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న దీక్షకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు. కాంగ్రెస్ కామారెడ్డిలో ప్రకటించిన డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లి వేణియాదవ్, గుండు వెంకటేశ్వర్లు, మామిడి పద్మ, జెర్రిపోతుల రమేష్‌గౌడ్, పుట్టా వెంకన్నగౌడ్, మునాస ప్రసన్నకుమార్, సింగం లక్ష్మీనారాయణ, బక్కతట్ల వెంకన్నయాదవ్, పున్న రవీందర్, కుకుడాల ఏడుకొండలు, వల్లకీర్తి శ్రీనివాస్, వడ్డేబోయిన రామకృష్ణ, తిరుపతయ్యగౌడ్, మల్లెబోయిన సతీష్‌యాదవ్, భరద్వాజ్, అంబటి శివ, తదితరులు పాల్గొన్నారు.

బకాయిల భారం మోయలేం

- ఉమ్మడి జిల్లాలో రూ.100కోట్ల వరకు బకాయిలు?
- ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతకు ఆసుపత్రులు సన్నద్ధం
- వారంలో నిధుల విడుదలకు, ధరల పునఃసమీక్షకు డిమాండ్

6

ప్రశ్నించడం అలవర్చుకోవాలి

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని సామాజిక వేత్త, డాక్టర్ జాడి రాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ పరిచయం-శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, పాఠశాల హెచ్ఎం ధర్మానాయక్, కృష్ణకాంత్‌నాయక్, ముంతాజ్‌బేగం, తావుర్యా, అనిత, భవానీ, రేణుక ఉపేందర్, పేరయ్య, జానయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో పల్లెపనుల జాతర

డిండి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా శుక్రవారం ఎర్రారం గ్రామంలో పల్లెపనుల జాతర నిర్వహించారు. గేదెలు, కోళ్ల, గొర్రెల షెడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ బావుల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం, వానపాములతో ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మదన్‌లాల్, అక్రమ్, సాయికుమార్, షకీల్‌బాబా పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలువేయించాలి

● ఆర్డీవో రమణారెడ్డి



కుక్కలకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): పెంపుడు కుక్కలకు టీకాలువేసి సంరక్షణ చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. టీకా ప్రాముఖ్యతను తెలియజేస్తూ వీధి కుక్కలు, పెంపుడు కుక్కల విషయంలో ఎలా ఉండాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కుక్కలకు టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, పశువైద్యాధికారి నాగయ్య, డాక్టర్ ధనలక్ష్మి, శానిటరి ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్, మునిసిపల్ మేనేజర్ రాకేష్, శక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద లేకుండా చేయాలి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో కుక్కల బెడద లేకుండా చేయాలని మునిసిపల్ కమిషనర్ గుణవేణి శ్రీనివాస్ అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు స్వతంత్ర్య అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సమావేశంలో డీఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మల్లీశ్వరి కుటుంబానికి ఆర్థికసాయం

నిడమనూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ప్రియుడి చేతిలో మోసపోయి ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని బొక్కమంతలపహాడ్ గ్రామానికి చెందిన దర్మారపు మల్లీశ్వరి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యలు ఆర్థికసాయం అందించారు. శుక్రవారం గ్రామంలోని మల్లీశ్వరి ఇంటికి కాంగ్రెస్ నాయకులతో కలిసివెళ్లి వారు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి రూ.లక్ష ఆర్థికసాయం అందించగా, పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు వల్లభ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రేఖ పాల్గొన్నారు.

రియల్‌ఎస్టేట్ అసోసియేషన్‌కు తోడ్పాటు

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

మిర్యాలగూడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రియల్‌ఎస్టేట్ మీడియేటర్ల అసోసియేషన్‌కు తోడ్పాటును అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రియల్టర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్ ప్రమోటర్ల అసోసియేషన్‌కు స్థలం కేటాయించడంతోపాటు బిల్డింగ్ నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సాజీద్, బూర సైదులు, ఉపాధ్యక్షులు కాసుల సత్యం, షరీఫ్, పద్మారెడ్డి, నాగరాజు, కోమల హరి, రెహమాన్, రాము, హుస్సేన్, వెంకటేశ్వర్లు, హబీబ్, శ్రీను పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో బాలరాజురెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు భరత్ కుమార్, ముస్లింపెద్దలు నజీర్‌మౌలానా, నిరంజన్‌పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌నేత కన్నుమూత



వెంకటేశ్వర్లు(ఫైల్)

నిడమనూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు గణపురం వెంకటేశ్వర్లు(50) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి మృత్యువాతపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, ఆలంపల్లి మైసయ్య, ముప్పారం కార్యకర్తలు తదితరులు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు.



నిరుపయోగంగా మారిన దొండ మార్కెట్

దోపిడీకి గురవుతున్న దొండ రైతు

● నిలువునా ముంచుతున్న దళారులు



మండలంలో సాగవుతున్న దొండ

పీఏపల్లి మండలం, గుడిపల్లి మండలాల పరిధిలో దొండ రైతులు దోపిడీకి గురవుతున్నారు. ఆరు గాలం కష్టించి పండించిన పంటను దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో దిక్కుతోచక దిగాలు చెందుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-పెద్దఅడిశర్లపల్లి)

వరికి భిన్నంగా వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు పీఏపల్లి, గుడిపల్లి మండలాల రైతులు. దాదాపు 9వేల ఎకరాలకు పైగా దొండ, మునగ, సొరకాయ పంటలను సాగు చేశారు. ఏఎమ్మార్పీ ఆయకట్టు కింద నీటి విడుదల షెడ్యూల్ అయోమయంగా ఉండడంతో వరి సాగుపై ఆశలు వదులుకున్న రైతులు ఆరుతడి పంటలైన దొండ, మునగ, సొరకాయ, ఇతర కూరగాయల సాగుపై దృష్టి సారించారు. పీఏపల్లి మండలం కోనమేకలవారిగూడెం, అక్కంపల్లి, రంగారెడ్డిగూడెం, మల్లాపురం, అంగడిపేట, గుడిపల్లి, సింగరాజుపల్లి గ్రామాల్లో రైతులు 8 నుంచి 9 వేల ఎకరాలకు పైగా దొండ పంటలను సాగుచేశారు. కానీ దొండ రైతులకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దళారుల చేతిలో మోసపోతున్నారు.

రూ.60లక్షలతో మార్కెట్ ఏర్పాటు

పీఏపల్లి మండలం కొనమేకలవారిగూడెం వద్ద నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో దొండ మార్కెట్‌ను రూ.60 లక్షలతో ఏర్పాటు చేసింది. కానీ మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో దొండ మార్కెట్ నిరుపయోగంగా మారింది. గతేడాది రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ దొండ మార్కెట్‌ను పునరుద్ధరించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా వ్యయసాయ అధికారిని ఆదేశించారు. దొండ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్‌తోపాటు వ్యవసాయ అధికారులు కోనమేకలావారిగూడెం దొండ మార్కెట్‌ను పరిశీలించారు. రైతులు, మార్కెట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మార్కెట్‌లోనే కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధర కల్పిస్తామని నిర్ణయించారు. కాగా ఇప్పటివరకు మార్కెట్, వ్యవసాయశాఖ అధికారులు స్పందించకపోవడంతో దొండ రైతులు తాము పండించిన పంటలను దళారులకే అప్పగించి వారు నిర్ణయించిన ధరకే విక్రయించి నష్టపోతున్నారు.

ఖర్చు రూ.లక్షల్లో.. ఆదాయం రూ.వందల్లో..

ఎకరాకు దొండసాగు రూ.2.5లక్షలు ఖర్చవుతుంది. ఉద్యానశాఖ రూ.60వేలు సబ్సిడీ ఇస్తుంది. 60 రోజుల నుంచి దొండ పంట దిగుబడి వస్తుంది. ప్రస్తుతం దొండకాయ 50 కిలోల బస్తాకు మార్కెట్‌లో రూ.250నుంచి రూ.300 వరకు ధర పలుకుతుంది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, గుంటూరు, మాచర్ల నుంచి వ్యాపారులు వాహనాల్లో దొండ తోటల వద్దకు వచ్చి వారు నిర్ణయించిన ధరకే రైతుల నుంచి దొండకాయలను విక్రయిస్తున్నారు. దీంతో రైతులు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో విధిలేని పరిస్థితిలో దళారులకు చెప్పిన రేటుకే దొండ పంటలను విక్రయించే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మార్కెట్‌లో ఉన్న ధరకు దొండ పంటలను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని దొండ రైతులు కోరుతున్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



మండలంలోని కొనమేకలవారిగూడెం వద్ద రూ.60లక్షలతో దొండ మార్కెట్ నిర్మించి వృథాగా వదిలేశారు. దొండ రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. మార్కెట్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దళారులు చెప్పిన రేటుకే విక్రయిస్తూ నష్టపోతున్నారు. నెలరోజులుగా దొండకు రేటు లేకపోవడంతో కూలీలకు డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నాం.

కొన భాస్కర్‌రెడ్డి, కొన మేకలవారిగూడెం

మార్కెట్ సౌకర్యం కల్పించడానికి సిద్ధంగా ఉన్నాం

కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీఏపల్లి మండలం కొనమేకలావారిగూడెంలో దొండ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేపడుతున్నాం. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారు. కానీ రైతులు మార్కెట్ వద్దకు తెచ్చే స్థితిలో లేరు. వ్యాపారులు తోటల వద్దకే పోయి కొనుగోలు చేయడంతో వారికే విక్రయిస్తున్నారు.

మార్కెట్ కార్యదర్శి, రవీందర్‌రెడ్డి, దేవరకొండ.

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు

● ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ● ఊరూరా పనుల జాతరలో పాల్గొని శంకుస్థాపనలు



నిడమనూరు మండలం బొక్కమంతలపహాడ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నిడమనూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఊరూరా అభివృద్ధి పనుల జాతరలో భాగంగా శుక్రవారం మండలంలోని బొక్కమంతలపహాడ్ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం పనులకు శంకుస్థాపనచేసి మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు గాని, ఇళ్లు గాని మంజూరు చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం అందించిన ఘనత తమదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టినట్లుగానే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ ప్రతినిధులు ఉంటేనే నిధులు ఎక్కువగా మంజూరై గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, పీఆర్ డీఈ రామాంజనేయులు, ఏఈ సాయిప్రసాద్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో వెంకటేశం, నాయకులు నందికొండ మట్టారెడ్డి, అంకతి వెంకటరమణ, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, యడవెల్లి నరేందర్‌రెడ్డి, మంజుల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, నర్సింగు విజయ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పోల్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్, అంగన్‌వాడీ సూపర్‌వేజర్ సువర్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సర్వయ్యయాదవ్, కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గాలి రవికుమార్, చినసత్తయ్య పాల్గొన్నారు.

మార్వాడీ హఠావో ర్యాలీ



చింతపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మర్వాడీ హఠావో, తెలంగాణ బచావో నినాదంతో స్థానిక వ్యాపారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెయింట్, ఎలక్ట్రికల్, ఐరన్ అండ్ హార్డ్‌వేర్, టైలర్ దుకాణాదారుల్లో కొందరు పట్టణంలో ర్యాలీ తీసిన స్థానిక వ్యాపారులు మర్వాడీ హఠావో, తెలంగాణ బచావో అంటూ ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సాగర్‌రోడ్‌లో ర్యాలీ నిర్వహించారు.

దేవరకొండ: దేవరకొండలోని వ్యాపారులు మార్వాడి గోబ్యాక్ అనే నినాదంతో ఇచ్చిన బంద్ పాక్షికంగా కొనసాగింది. ఉదయం 11 గంటల వరకు దుకాణాలను మూసిన వ్యాపారులు ఆ తరువాత దుకాణాలను తెరిచారు. దేవరకొండ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

చింతపల్లి: మండలకేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్వాడీగో బ్యాక్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఆందోళనచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మం డల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, కొర్వి గిరి దాచేపల్లి మధు, వంగాల రమేష్, కొర్వి రాధాకృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బోనాలు



బోనాలతో బయలుదేరిన చిన్నారులు

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద గల అంగన్‌వాడీ-2 కేంద్రంలో శ్రావణ మాసం చివరిరోజు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ వంగాల విజయ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో బోనాల ఉత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

రిజర్వేషన్ల అమలుపై మభ్యపెట్టొద్దు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేష్‌గౌడ్, జనార్దన్‌గౌడ్

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్ల అమలుపై బీసీలను మభ్యపెట్టొద్దని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. అసెంబ్లీ ఆమోదించి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 42శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఈ నెల 25న హైదరాబాద్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నారని, దీక్షకు విద్యార్థులు, యువకులు రాజకీయలకతీతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్యాగ్రహ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్, మల్లికార్జున్‌యాదవ్, లక్ష్మణాచారి, వేణు మాధవ్, రాము, మహేష్, పంకజ్, రమేష్ రాజు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

దేవరకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఈ నెల 25న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన బీసీ సంక్షేమసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.కృష్ణయ్య చేపట్టనున్న దీక్షకు పార్టీలకు అతీతంగా బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నానో యూరియాతో అధిక లాభాలు

డిండి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నానో యూరియతో అధిక లాభాలు ఉన్నాయని ఏవో రెహానా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాములో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నానో యూరియా ద్రవరూపంలో చిన్న డబ్బాల్లో లభిస్తుందన్నారు. నిల్వ, రవాణాకు సులభంగా ఉంటుందన్నారు. నానో యూరియాలో పంటలకు అవసరమైన నత్రజని సమృద్ధిగా ఉంటుందన్నారు. పంట దిగుబడి సంప్రదాయ యూరియాకంటే ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో సాయితేజ, సీఈవో బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్



దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన బీజేపీ నేతలు

దేవరకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కమిటీ చలో సెక్రటేరియట్‌కు పిలుపునివ్వడంతో దేవరకొండలో పోలీసులు ముందస్తుగా బీజేపీ నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండాల అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని బీజేపీ డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపలేరని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, పగిళ్ల సాగర్, రెడ్డి శంకర్, గణేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

చింతపల్లి: మండలకేంద్రానికి చెందిన బీజేపీ నేతలను శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, అసెంబ్లీ స్టేట్ కమిటీ సభ్యుడు శివర్ల రమేష్ యాదవ్, వెన్నం శేఖర్, ఎర్ర వెంకటయ్య, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పలువురు బీజేపీ నేతలను కొండమల్లేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో గంట శ్రీను, బొడ్డు యాదయ్య, తరుణ్, చందు, హనుమంతు, రాము తదితరులున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

● డిపో మేనేజర్ రమేష్‌బాబు

దేవరకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలు అభినందనీయమని డీఎం తల్లాడ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు దేవరకొండ సీఐ వెంకట్‌రెడ్డితో కలిసి ప్రగతిచక్ర అవార్డులను అందజేసి మాట్లాడారు. ఉద్యోగుల సమష్టి కృషితోనే డిపో ఆదాయం పెరిగిందన్నారు. దేవరకొండ సీఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులుగౌడ్, ఉద్యోగులు కృష్ణయ్య, పాపరాజు, అవార్డు గ్రహీతలు సలీమొద్దిన్ పాల్గొన్నారు.

ముగిసిన ముత్యాలమ్మ ఉత్సవాలు

చింతపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని తక్కళ్లపల్లిలో జైభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ముగిశాయి. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముద్దం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, పోతగోని రామస్వామిగౌడ్ పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

నాగార్జునసాగర్, ఆగస్టు22 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీ మహాత్మాజ్యోతిబా పూలే బీసీ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవిలత, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లలిత, అధ్యాపకులు సత్యనారాయణ, శివ పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణభగవానుడి విగ్రహ ఊరేగింపు

కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలో శుక్రవారం శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దామెర ఆంజనేయులు, పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, మేకల చంద్రమౌళి, చక్రధర్, తిరుమలేష్, రంగారెడ్డి, పరమేష్, అశోక్, నరసింహారావు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలకు హాజరు

దేవరకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలకు మండలంలోని పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన నాయకులు హాజరయ్యారు. పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలమాల ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

ఇబ్బందులు లేకుండా యూరియా

(5వపేజీ తరువాయి)

అందించేందుకు అన్ని మండలాల్లో ఏర్పాట్లు చేయడంతో పాటు ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎరువుల సరఫరాపై పర్యవేక్షణ ఎలా చేస్తున్నారు?

జేడీఏ: వానాకాలం ప్రారంభంలోనే కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశాం. రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, ఆ టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసేలా ఏర్పాటు చేశాం. కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. మేం నిరంతరం అన్ని మండలాలకు ఫోన్‌లు చేసి ఎరువుల గురించి పర్యవేక్షణ చేస్తున్నాం. ఎమ్మార్పీకి మించి ఎక్కడా విక్రయించకుండా చర్యలు తీసుకున్నాం. యూరియాను ఒక్క రూపాయి కూడా అధికంగా ఇవ్వకుండా రైతులు కొనుగోలు చేయడంతో పాటు బిల్లులను తీసుకోవాలి. రెండున్నర నెలలుగా ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించేలా చర్యలు తీసుకుంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఎంత యూరియాను అందించారు?

జేడీఏ: వానాకాలం సీజన్‌లో జిల్లాకు 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటికే 46వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. ఈ నెలాఖరులోగా మరో 5వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది. వచ్చే 5వేల మెట్రిక్ టన్నుల యూరియా కాకుండా శనివారం 520మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తున్నాం. అదేవిధంగా ఆదివారం 1,500 మెట్రిక్ టన్నుల రానుండగా, సోమవారం పంపిణీ చేస్తాం. రైతులకు ఎరువుల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

బత్తాయి మార్కెట్ ఎత్తేసినట్లేనా?

(5వపేజీ తరువాయి)

బత్తాయి కాయల విక్రయాలు పెద్దగా జరగలేదు. ప్రధానంగా గత పదేళ్ల నుంచి జిల్లాలో బత్తాయి జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటు చేస్తామనే నాయకుల హామీ నెరవేరడం లేదు. కోల్డ్‌స్టోరేజీ ఉంటే బత్తాయికి ధర లేనప్పుడు గోదాముల్లో నిల్వ చేసుకొని ధర వచ్చినప్పుడు కాయను విక్రయించుకునే అవకాశం రైతులకు ఉంటుంది. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం సైతం కోల్డ్‌స్టోరేజీ, జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటును పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో బత్తాయి రైతులు రోజురోజుకూ ఆందోళనకు గురవుతున్నారు. రానున్న రోజుల్లో బత్తాయి తోటలను విస్తరించుకోవాలా? లేక తగ్గించుకోవాలా? అనే సందేహంలో రైతులు ఉన్నారు. పాత తోటల స్థానంలో కొత్త తోటలను ఏర్పాటు చేసుకోవాలంటే వెనుకంజ వేసే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారిస్తుందా? లేదా? అని బత్తాయి రైతులు ఎదురుచూస్తున్నారు.

సినిమా గైడ్: మిర్యాలగూడ: శ్రీనివాస : వార్-2, వెంకటేశ్వర: మహావతార్ నరసింహ రాఘవ: కూలీ, విట్రోస్: కూలీ, పరదా, బన్ బటర్ జామ్ దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : మహా అవతార్ నర్సింహ